ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు గమనించారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువుదగిన కథలు,
విశేషాలు పున్నో ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 166

మంగళవారం 17-9-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
బసంత కుసుమాకరి రస
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

భారత-పాకిస్తాన్ వ్యవహారాలలో మరీక్ష్ణస్థితి:

ప్రధాని నెహ్రూ వివరణ

"దురాక్రమణ దృష్టితో పెకింగ్ కరాచీ సన్నిహితం కావడమే కారణం"

కొలంబో ప్రతిపాదనలు పూర్తిగా ఆమోదిస్తేనే చైనాతో వివాదానికి పరిష్కార మార్గం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

భారతదేశం పాకిస్తాన్‌లమధ్య సంబంధాలు ఈమధ్య బాగా చెడిపోయినాయని భారతదేశంమీద దురాక్రమణ ప్రాతిపదికగా చైనా పాకిస్తాన్‌లు చేతులు కలుపుతూవుండటమే ఇందుకు కారణమని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో విదేశాంగవిధానంపై చర్చ ప్రారంభిస్తూ అన్నారు.

చైనా విషయంలో తగాదాను పరిష్కరించుకోడానికి భారతదేశం ఎప్పుడూ సిద్ధంగానే వున్నదని, కొలంబో ప్రతిపాదనలను సంపూర్ణంగా గనుక చైనా ఆమోదిస్తే ఆతర్వాత జరుపవలసివున్న పనులను భారతదేశం చేస్తుందనికూడా శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో విశదంచేశారు.

చైనా-రష్యా దేశాలమధ్య తగాదాలగూర్చి ప్రస్తావించి, ఆ రెండుదేశాలమధ్య సంఘర్షణ అంటూ ప్రారంభమైతే, దాని ప్రభావం ప్రపంచంమీద, భారతదేశంమీద అధికం ప్రసరించగలదని ఆయన అన్నారు.

అణ్వస్త్రపరీక్షల నిషేధంపై మాస్కోలో కుదిరిన పాక్షిక నిషేధపు ఒప్పందాన్ని గూర్చి ప్రస్తావించి, క్రమంగా ఇది సమగ్ర నిరాయుధీకరణకు దారితీయగలదని తాము భావిస్తున్నట్లు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

మలేషియా విషయంలో ఇండొనీషియా, ఫిలిప్పైన్‌లు, మలయాలమధ్య ప్రదుర్భవించిన తగాదాలు సంతృప్తికరంగా పరిష్కారమై, మలేషియా శుభోదర్కంగా అభివృద్ధి చెందగలదని తాము ఆశిస్తున్నట్లు గూడా శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు: ప్రపంచ పరిస్థితులు పూర్వకంన్నా ఇప్పుడు కొంత బాగుపడ్డాయి. శాంతియుతమైన ప్రపంచంకోసం శాంతియుతమైన దృష్టితో, పూర్వంకన్నా ఎక్కువ ఆశతో ఇప్పుడు అంతా పనిచేస్తున్నారు. ప్రపంచసమస్యల పరిష్కారం పట్లగూడా అదేవిధమైన వైఖరి ప్రదర్శింపబడుతున్నది. ఈ పద్ధతి మనకు, చైనాతో, పాకిస్తాన్‌తో వున్న సమస్యపట్ల మాత్రం సాధ్యంలేదు రావడంలేదు. కాని ప్రస్తుత పరిస్థితులలో ఈ సామైఖరి ఎంతగానో ప్రపంచ వాతావరణాన్ని మార్చడానికి ఉపకరిస్తున్నది. ఇందులో మనం ఎప్పుడూ విభిన్నదేశాలమధ్యను శాంతిని కాపాడటానికి, సమాధానాన్ని సాధించడానికి-కృషిచేస్తూవుంటాము.

"అయితే పాకిస్తాన్‌తో మీ తగాదాలు ఎందుకు తీర్చుకోలేకపోతున్నారు?అని కొందరు ప్రశ్నిస్తున్నారు. వారికి నేను ఇచ్చే సమాధానం ఇది. పాకిస్తాన్‌తో పరిష్కారాన్ని కుదుర్చుకోడాని మేము ఎప్పుడూ అమకోవడంలేదు. ఆ పరిష్కారాన్ని తప్పించుకు తిరుగుదామన్నదిగూడా మా ఉద్దేశం కాదు. పాకిస్తాన్‌తో పరిష్కారంకోసం ఎంతగా ప్రయత్నించాలో అంతగానూ ప్రయత్నించాము. ముందుగూడా అట్లాగే ప్రయత్నిస్తాము. ఈ సందర్భంలో ఈ రకమైన విమర్శలు చేసేవాళ్లు బెర్లిన్ సమస్యను, ఇకడి చైనా సమస్యను గుర్తుకు తెచ్చుకుంటూ వుంటే ఎంతో బాగుంటుంది. ఈ సమస్యలు పరిష్కారం కాకుండా ఏళ్లకు ఏళ్లు గడిచిపోతున్నాయి. ప్రపంచంలో కొన్ని సమస్యలు ఎందుకు ఇట్లా పరిష్కారంకాకుండా వూరికే తీగలు సాగుతూ వుంటాయంటే, వాటి ఆయువుపట్టు ఆ సమస్యలోగాక, వాటి తన్నా వేరైన విషయాలలో పడివుండటం జరుగుతున్నది.

మలేషియా విషయంలో ఇండొనీషియా, ఫిలిప్పైన్‌లు, మలయాలమధ్య ప్రదుర్భవించిన తగాదాలు సంతృప్తికరంగా పరిష్కారమై, మలేషియా శుభోదర్కంగా అభివృద్ధి చెందగలదని తాము ఆశిస్తున్నట్లు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు: ప్రపంచ పరిస్థితులు పూర్వకంన్నా ఇప్పుడు కొంత బాగుపడ్డాయి. శాంతియుతమైన ప్రపంచంకోసం శాంతియుతమైన దృష్టితో, పూర్వంకన్నా ఎక్కువ ఆశతో ఇప్పుడు అంతా పనిచేస్తున్నారు. ప్రపంచసమస్యల పరిష్కారం పట్లగూడా అదేవిధమైన వైఖరి ప్రదర్శింపబడుతున్నది. ఈ పద్ధతి మనకు, చైనాతో, పాకిస్తాన్‌తో వున్న సమస్యపట్ల మాత్రం సాధ్యంలేదు రావడంలేదు. కాని ప్రస్తుత పరిస్థితులలో ఈ సామైఖరి ఎంతగానో ప్రపంచ వాతావరణాన్ని మార్చడానికి ఉపకరిస్తున్నది. ఇందులో మనం ఎప్పుడూ విభిన్నదేశాలమధ్యను శాంతిని కాపాడటానికి, సమాధానాన్ని సాధించడానికి-కృషిచేస్తూవుంటాము.

"అయితే పాకిస్తాన్‌తో మీ తగాదాలు ఎందుకు తీర్చుకోలేకపోతున్నారు?అని కొందరు ప్రశ్నిస్తున్నారు. వారికి నేను ఇచ్చే సమాధానం ఇది. పాకిస్తాన్‌తో పరిష్కారాన్ని కుదుర్చుకోడాని మేము ఎప్పుడూ అమకోవడంలేదు. ఆ పరిష్కారాన్ని తప్పించుకు తిరుగుదామన్నదిగూడా మా ఉద్దేశం కాదు. పాకిస్తాన్‌తో పరిష్కారంకోసం ఎంతగా ప్రయత్నించాలో అంతగానూ ప్రయత్నించాము. ముందుగూడా అట్లాగే ప్రయత్నిస్తాము. ఈ సందర్భంలో ఈ రకమైన విమర్శలు చేసేవాళ్లు బెర్లిన్ సమస్యను, ఇకడి చైనా సమస్యను గుర్తుకు తెచ్చుకుంటూ వుంటే ఎంతో బాగుంటుంది. ఈ సమస్యలు పరిష్కారం కాకుండా ఏళ్లకు ఏళ్లు గడిచిపోతున్నాయి. ప్రపంచంలో కొన్ని సమస్యలు ఎందుకు ఇట్లా పరిష్కారంకాకుండా వూరికే తీగలు సాగుతూ వుంటాయంటే, వాటి ఆయువుపట్టు ఆ సమస్యలోగాక, వాటి తన్నా వేరైన విషయాలలో పడివుండటం జరుగుతున్నది.



పెద్ద సమస్యల పరిష్కారానికి అమెరికా, స్వతంత్రరాజ్యాల కృషి

రస్క్ విజ్ఞప్తి: దక్షిణ వియత్నాంకు అమెరికా సహాయం విరమించదని స్పష్టీకరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 16:

క్యూబా, లావోస్, బెర్లిన్‌వంటి పెద్దసమస్యల పరిష్కారానికి అమెరికా, స్వతంత్ర రాజ్యాలు తమ యావచ్ఛక్తిని వినియోగించి కృషిచేయాలని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ గతరాత్రి విజ్ఞప్తి చేశారు.

పెంటిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ వారు ఈ సమస్యలు పరిష్కారమైతే నిరాయుధీకరణ సమస్యే ఉండదని అన్నారు.

క్యూబా సమస్య విషయమై మాట్లాడుతూ వారు క్యూబాలో రష్యా సేనలు ఉండటంకన్నా అచట సలహాదార్లు, సాంకేతికులు ఉండటమే పెద్దసమస్యగా ఉన్నదని తెల్పారు.

అమెరికా-రష్యా చర్చలను గురించి మాట్లాడుతూ తాము (సమితి సర్వసభ్య సమావేశంలో) త్వరలో రష్యన్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రై గ్రోమికోతో చర్చలు జరుపబోతున్నందుకు సంతోషిస్తున్నామని అన్నారు.

మాస్కోసంధి సాధ్యమైనందున పచ్చే కొద్దివారాల్లో నిరాయుధీకరణకు సంబంధించిన గొప్పనిర్ణయాలు జరుగుతాయని ఆశించవద్దని వారు ప్రజలను హెచ్చరించారు.

శ్రీ గ్రోమికోతో చర్చలు జరిపే సమయంలో మాస్కో సంధికి సంబంధించిన అనేక అంశాలను గురించి ప్రస్తావించాలని అనుకుంటున్నామని శ్రీ రస్క్ తెల్పారు.

ముఖ్యంగా ఆకస్మికదాడులను నివారించే చర్యలకు సంబంధించిన అంశాన్ని వారు పేర్కొన్నారు. నాటో, వార్సాకూటమిరాజ్యాల మధ్య నిరాక్రమణ ఒప్పందం జరగటానికి అమెరికా ముందుగా మిత్రరాజ్యాలతో సంప్రదింపులు జరపవలసియున్నదని వారు అమెరికా విధానంగూర్చి వివరించారు.

దక్షిణవియత్నాంతో అమెరికా సంబంధాలు కొంతకాలం వారు కొంతఇబ్బంది చిక్కులతో కూడినవిగానే ఉంటాయని తెల్పారు. డీన్ ప్రభుత్వం దక్షిణ వియత్నాం ప్రజలతో తనసంబంధాలను మెరుగుపరచుకోగలదని ఆశిస్తున్నామని వారన్నారు. దక్షిణవియత్నాంకు అమెరికా సహాయాన్ని విరమించే సమస్య లేవే లేదని వారు నొక్కివక్కాణించారు.

20 వ తేదీన శ్రీ సంజీవయ్య రాక

హైదరాబాదు, సెప్టెంబర్ 16: కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఈనెల ఇరవయ్యోరోజున హైదరాబాదుకువస్తారు. సెప్టెంబర్ 21 ఉదయాన విజయవాడవద్ద కృష్ణానదిలోను, అదేరోజు మధ్యాహ్నం రెండుగంటలకు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంవద్ద గోదావరి ఉపనది వసిష్ఠలోను జరగనున్న కీ. శే. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అస్థి నిమజ్జన కార్యక్రమంలో శ్రీ సంజీవయ్య పాల్గొంటారు.

బిడ్డ బ్రతకడంకోసం తల్లి ప్రాణదానం

వారణాసి, సెప్టెంబరు 15:

బిడ్డను బ్రతికించుకోటానికి ఒక తల్లి తన జీవితాన్ని బలిదానంచేసిన సంఘటన ఒకటి నేడు తెలియవచ్చింది.

తన బిడ్డ ఆడుకుంటున్న మేడ ముందరి వసారాలో ఒక భాగం పగులు బాసి కూలిపోవటానికిసిద్ధంగాఉండటం ఈ తల్లి కంటపడింది.

వెంటనే ఆమె ఒక్క పరుగున అక్కడికి వెళ్లి, బిడ్డ పడిపోకుండా పక్కకు నెట్టివేసింది. అయితే ఆ ఊపులో ఆమె క్రిందపడిపోవటంవల్ల తీవ్రంగా గాయపడి కొలువాత కొంత సేపటికి మరణించింది.

బిడ్డ నిక్షేమంగా ఉంది.

చర్చకు అనుమతి

భువనేశ్వర్, సెప్టెంబరు 16: ఒరిస్సా శాసనసభలో నేడు శ్రీ బి. పట్నాయక్ మంత్రివర్గంపై శ్రీ హరిహర పటేల్ (స్వ. పా.) ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభం అయింది. చర్చ రెండురోజులు జరుగుతుంది. తీర్మానాన్ని మ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యులందరూ బలపరిచారు.

ఆంధ్రప్రదేశ్:

జాతీయట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌లో తగాదాలు

విసిగి ఉపాధ్యక్షుని రాజీనామా

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 16: జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఆంధ్ర శాఖ)లో రెండుముఠాలు ఏర్పడి, వాటి మధ్య తగాదాలు మితిమీరి పోతున్నందువల్ల జుగుప్సతో విసుగుతో రాష్ట్రశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య తమ ఆ పదవికి రాజీనామా ఇచ్చారు.

జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌లో ఈ ముఠాయుద్ధాలను నివారించి, అంతం చెందించి పరిస్థితులు బాగుపడేట్లు చేయని పక్షంలో ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ కార్మికోద్యమం అత్యంత ప్రమాద భూయిష్ఠమైనపరిస్థితిలో పడిపోతుందని హెచ్చరిస్తూ ఆయన అఖిలభారత జాతీయ ట్రేడ్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస వదకు ఒక ఉత్తరం వ్రాశారు.

"ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా దాన్నిగూర్చి నిరంతర సమీక్ష, నిరంతర పరిశీలనము జరుగుతూనే వుంటాయి, ఆ కార్యక్రమం ఏశాఖకు సంబంధించి నట్టిదో, ఆ శాఖవారే ఆ సమీక్షకు, ఆ పరిశీలనకు కొనసాగిస్తూ వుంటారు."

ఈ నిర్బంధ డిపాజిట్ పథకాన్ని ఈ పేరుతోగాక వేరే పేరుతో ప్రవరితం చేసి వున్నట్లయితే, ఇంతగా ప్రతిఘటన వుండేది కాదని ఆర్థికమంత్రి అన్నారట - నిజమేనా? అని శ్రీ కామత్ ప్రశ్నించగా, శ్రీ కృష్ణమాచారి "అవును. నిజమే"నని సమాధానం ఇచ్చారు.

"అందుకే ఆ పథకంపేరు మార్చాలనిగూడా ఆలోచిస్తున్నాము. పథకంలో మార్పు వుండకపోవచ్చు. పేరుమాత్రం మారవచ్చు." అని గూడా ఆయన అన్నారు.

పోతురాజుపాలెంలో 7 ఇండ్లు దగ్ధం

ఒంగోలు, సెప్టెంబర్ 16: ఇక్కడికి 2 మైళ్లలోని పోతురాజుపాలెంలో శుక్రవారం నాడు అగ్నిప్రమాదం సంభవించి 7 ఇండ్లు కాలిపోయాయి, దాదాపు రు 7300 ల కట్టెన్నోట్లు కాలిపోయినట్లు తెలియవచ్చినది. ఒక్కొక్క ఇంటికి రు 30 ల చొప్పున నష్టం అన్నిటిని ఒంగోలు తహసిల్దారు శ్రీ ఎం. వి. సుబ్బారావు అగ్నిబాధితులకు మంజూరు చేశారు. (స్వ. వి.)

పాక్ సరిహద్దుల్లో గస్తీ చర్యలు

కట్టుదిట్టం చేయబడినట్లు లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

భారత సరిహద్దులోనికి పాకిస్థానీలు అక్రమంగా ప్రవేశించకుండా నిరోధించటానికి కరీంగంజ్ సరిహద్దు పొడుగునా భారతదేశం గస్తీకట్టుదిట్టాలను అధికం చేసినట్టు నేడు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వెల్లడిచేశారు.

ఈ సరిహద్దు ప్రాంతంలో ఉభయదేశాల సరిహద్దును గుర్తించే వ్యవహారాన్ని తొందరగా జరిపి ఈ సమస్యను పరిష్కరించాలని భారతప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ నెహ్రూ శ్రీమతి రేణూ చక్రవర్తి ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడిచేశారు.

ప్రారంభంలో ఉపమంత్రి శ్రీ దీపసింగ్ ఒకప్రశ్నకు జవాబిస్తూ జూన్ 6 వ తేదీన కరీంగంజ్ సరిహద్దులో తూర్పు పాకిస్థాన్ రైఫిల్‌దళం సిపాయిలు కాల్పులు జరిపినమాట నిజమేనని అంగీకరించారు. ఈ కాల్పులవల్ల ఒక భారతీయుడు గాయపడ్డాడని అటువంటి సంఘటనలు ఇకముందు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని వారు తెల్పారు.

బ్రిటిష్ కార్యాలయంపై జకార్తాలో దాడి

జకార్తా, సెప్టెంబర్ 16: మలయాసియా వ్యతిరేక ప్రదర్శకులు కొన్నివేలమంది నేడు ఇక్కడి బ్రిటిష్‌రాయబారి కార్యాలయంపై దాడిచేసి రాయబారి కారును దగ్ధంచేశారు. యూనియన్ జాక్‌ను క్రిందకులాగి చించివేశారు.

ఆల్జీరియా అధ్యక్షుడు

బెన్‌బెల్లా ఎన్నిక

ఆల్జియర్స్, సెప్టెంబర్ 16: ఆల్జీరియా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో ప్రధానమంత్రి శ్రీ బెన్‌బెల్లా ఎన్నిక అయినారు.

ఈ ఎన్నికలు నిన్న జరిగాయి. ఆల్జీరియాలోని 15 జిల్లాల్లోను 10 జిల్లాల ఫలితాలు ప్రకటించబడినారు. శ్రీ బెల్లాకు అధికమైన ఓట్లు లభించాయి.

ఆల్జీరియా ప్రథమ అధ్యక్షుడుగా దేశం శ్రీ బెల్లాను ఎన్నుకున్నది.

ఆరోపణలకు కైరాన్ జవాబులు

లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: పంజాబు ముఖ్యమంత్రి ఆయనమీద వచ్చిన ఆరోపణలకు సమాధానాన్ని పంపినట్లు, వానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దీపసింగ్ నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడిచేశారు.

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రభృతి కొంతమంది సభ్యులు చేసిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఇంకా ఇట్లా తెలియజేశారు: "శ్రీ కైరాన్‌మీద ఈ ఆరోపణల్ని దాదాపు రెండుసంవత్సరాలక్రిందట వచ్చినవి. అప్పటి కాంగ్రెస్ అధ్యక్షునికి అని అందజేయబడినాయి. అప్పుడు వాటిని ఒక ఉపసంఘం పరిశీలనకు అప్పచెప్పటం జరిగింది. వారు ఆ ఆరోపణలలో పసలేదన్నారు. ఇప్పుడు ఆ ఆరోపణలేగాక, ఆతర్వాత వచ్చిన ఆరోపణలు వాటికి శ్రీ కైరాన్ సమాధానాలు మొత్తం అన్నివిధాలా పరిశీలించబడుతున్నాయి."

కొత్త కేరళభూ సంస్కరణల బిల్లు

గెజెట్‌లో ప్రచురణ

త్రివేంద్రం, సెప్టెంబరు 15: చదువుకున్న సభ్యులుగల కుటుంబానికి 12 స్టాండర్డు ఎకరాలు గరిష్ఠ పరిమితిగా నిర్ణయిస్తూ ఒక బిల్లును గెజెట్‌లో నేడు ప్రకటించారు. ఇందులో 122 క్లాజులున్నాయి. 1960 కేరళ భూసంస్కరణల శాసనాన్ని ఇది రద్దుపరుస్తుంది. శాసనసభ ప్రస్తుత సమావేశంలో దీనిని ప్రవేశపెడతారు.

స్టాండర్డు ఎకరం జిల్లావారీగా నిర్ణయమవుతుంది. భూమిపై పాలనకి ఏకరూపయం దృష్టిలో వుంచుకుంటారు. 5 గురు సభ్యులు గలిగిన మనిషికి 1 స్టాండర్డు ఎకరంచొప్పునా అదనంగా జనమలిస్తారు. మొత్తం 20 ఎకరాలు మించకుండా వుండాలి. ఏ పరిస్థితిలోను గరిష్ఠ పరిమితి ప్రాంతం 15 ఎకరాలకు తగ్గరాదు, 36 ఎకరాలకు మించరాదు.

కౌలుకారుల నిర్ణయించబడింది. యజమాని స్వంతసాగుకూడా కొంత హక్కు కల్పించబడింది. బిల్లుప్రకారం స్వాధీనం చేసుకున్న మిగులు భూములకు పరిహారం లొఖ్ఖంలో గాని బాండ్లలోగాని ఇవ్వవచ్చు.

మైనరు, విధవరాలు, అవివాహిత యువతి, శారీరకంగా - మానసికంగా పరిమైన స్థితిలో లేనివారు, సైనికులు, మిషనరీ తరిమా ఎవరికీ నుమ్మరాదు భూమిని కౌలుకివ్వరాదు. మిగులు భూమి దాదాపు 245 నేల ఎకరాలు వుండగలదు. పరిహారం రు, 45 కోట్లు యివ్వాలి.

సరిహద్దు రోడ్ల వ్యవస్థ ఉద్యోగుల తొలగింపు

చవాన్ వెల్లడి: వారిపై వచ్చిన ఆరోపణలపై వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: సిక్కిమ్‌లో సరిహద్దురోడ్ల నిర్మాణసంస్థ ప్రాజెక్టుపై చేయబడిన ఆరోపణసందర్భంగా ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయడమైందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ యశపాల్‌సింగ్ తదితరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఆరోపణల దర్యాప్తు, ప్రాజెక్టు అమలుకు ఏ విధంగాను అవరోధము కల్పించలేదని శ్రీ చవాన్ చెప్పారు. దర్యాప్తును ముగించడములో అనవసరమైన ఆలస్యము జరిగిందనటాన్ని ఆయన ఖండించారు. ఈ ఏడాది జనవరి, లేక ఫిబ్రవరిలో ఆరోపణలు తమ దృష్టికి తేబడినవనీ, ఆ తరువాతనే దర్యాప్తు అంతా జరిగినదని శ్రీ చవాన్ చెప్పారు.

క్రింది నాలుగు ఆరోపణలు చేయబడినవని ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ అంతకు ముందు చెప్పారు. (1) ప్రేలుడు పదార్థాలు, రేషన్‌లతో సహా వివిధ సరుకుల సప్లయ్ చేయడానికి దొంగదారులకు పేరుబడ్డ కంపెనీతో కంట్రాక్టు కుదుర్చుకోబడినది. (2) ఒకనొక రష్ట్రీయుడుకి ఎక్కువమంది సిబ్బందిని తీసుకోవడమైనది. (3) ఉద్యోగాలు ఎంచుకున్న డ్రైవర్లకు కొండ ప్రాంతాలలో లారీలు వగైరాలను నడిపే అనుభవములేదు. (4) ప్రాజెక్టుకు అవసరమైన స్టోర్స్ సప్లయ్ విషయంలో కొన్ని కంపెనీలపట్ల అక్రమము చూపడమైనది.

పోర్చుగల్‌తో ఆర్థిక సంబంధాలు బంద్

అరబ్ రిపబ్లిక్ చర్య

కైరో, సెప్టెంబర్ 15: పోర్చుగల్‌తో ఆర్థిక సంబంధాలను తెంపివేయటానికి సంయుక్త అరబ్ రిపబ్లిక్ నేడు నిర్ణయించినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ నిర్ణయాన్ని తక్షణం అమలు జరుపవలసినదిగా ఈజిప్టు ఆర్థిక వర్తకశాఖ కోరుతూ ఈజిప్టు ఆర్థికమంత్రి శ్రీ అహ్మద్ జెండ్ ఒక డిక్రీ జారీ చేశారు.

సాంకేతికులకు సైన్యంలో స్వల్పవ్యవధి కమీషన్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: సిగ్నల్స్ దళంలో పని చేస్తున్న సాంకేతిక పట్టభద్రులు, సైన్యంలో పని చేస్తున్న ఇంజనీర్లు, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లను అత్యవసర పరిస్థితి కమీషన్లలో చేర్చుకునేబదులు 5 ఏళ్ళవరకు స్వల్ప వ్యవధి ఉద్యోగాల రెగ్యులర్ కమీషన్ అధికారులుగా చేర్చుకుంటారని ఒక ప్రకటనలో చెప్పబడింది.

5 ఏళ్ల ముగిసినపిమ్మట ఈ అధికారులను వ్యక్తిగతప్రతిభ ప్రాతిపదికగా రెగ్యులర్ కమీషన్‌లోకాని, మరో రెండేళ్లవరకు స్వల్పవ్యవధి ఉద్యోగాలలోనేకాని కేంద్రప్రభుత్వ రష్ట్రప్రభుత్వాలలోని పారిశ్రామికాల్లోకాని నియమిస్తారు.

స్వల్పవ్యవధి కమీషన్‌లో చేర్చుకునే అభ్యర్థుల కనీస వయోపరిమితి 19 ఏళ్లు, గరిష్ఠ వయోపరిమితి 35 ఏళ్లు. ప్రీకమీషన్ శిక్షణ వ్యవధిలో వారిని తాత్కాలికంగా రెండవ లెఫ్టినెంట్‌హోదాలో నియమిస్తారు. లాహోదా వారి పేరే జీతాలు, భత్యాలను యిస్తారు.

ప్రస్తుతం అత్యవసరపరిస్థితి కమీషన్ శిక్షణపొందుతున్న పాంకేతిక పట్టభద్రులు కూడా ఈ స్వల్పవ్యవధి కమీషన్‌కు అర్హులే.

ఒరిస్సా శాసనసభ కాంగ్రెస్ పక్షం

సెప్టెంబరు 23 న నాయకుని ఎన్నిక

భువనేశ్వర్, సెప్టెంబర్ 16: శ్రీ పట్నాయక్ స్థానే పార్టీనాయకుణ్ణి ఎన్నుకునేందుకుగాను ఒరిస్సా శాసనసభ కాంగ్రెస్ పక్షం సెప్టెంబరు 23 న సమావేశం కాగలదని రూఢిగా తెలుస్తున్నది.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ప్రతినిధిగా ఈ సమావేశానికి పరిశీలకుడు మహమ్మద్ ఇబ్రహీం హాజరవుతారు.

డిపాజిట్ పథకంలో పెద్దమార్పులేవీ ఉండవు

కృష్ణమాచారి ప్రకటన: పథకం పేరు మార్పుకు ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:

నిర్బంధపు డిపాజిట్ పథకాన్నిగూర్చి పరిశీలించేప్పుడు ఎన్నో ముఖ్యవిషయాలను ప్రభుత్వం మనస్సులో పెట్టుకొని వ్యవహరించ దలచుకున్నా, అసలు ఆ పథకంలో తీవ్రమైన మార్పులు జరిగేవిధంగా దానినిగూర్చి పునఃపరిశీలనం చేయడం అంటూ వుండదని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో స్పష్టంగా ప్రకటించారు.

డా॥ సింఘ్వీ ప్రభృతి కొంతమంది సభ్యులుకలిసి ప్రతిపాదించిన సవరణ తీర్మానానికి జబాబు చెబుతూ శ్రీ కృష్ణమాచారి ఇంకా ఇట్లా అన్నారు:

వర్గప్రకటనలు

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక 3-10-63 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరంతో) తీసికుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot, U.P.

కవి సమ్రాట్ కై పోటీ! కావ్యం పేరు హైస్కూల్కాలేజీల్లో వంద లేండ్లు నిల్చే కవుల్నిచూడుఫిల్మునీయిరిస్తే (వంగనామము) రామచంద్ర రావు, (బ్రాంచి 1/15 గుంటూరు)

టెండరు నోటీసు

ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు
No. AA1/7610/60/6-9-63
"ఫిజికల్ డైరెక్టరు యొక్క నివాస భవనము నిర్మాణమునకై" సీలువేసిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 30-9-63 తేది సా॥ 4 గంటల వరకు అందుకొనబడును. ఇందుకు సంబంధించిన షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లకై వాటి ఖరీదుక్రింద రు. 4/- చెల్లించి దరఖాస్తు చేసి రిజిస్ట్రారువారినుండి పొందవచ్చును.
(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంట్ రిజిస్ట్రారు (అకౌంట్స్), యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ, ఎగువసీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము
టెండరు నోటీసు
కవి పేరు: చింతపల్లిగూడెం రోడ్డు నందు మైలు 39/6 వద్ద వెదురువల్లి గడ్డిమీద వరణెం కట్టుట.
పై నుదహరించబడిన పనికొరకు టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించబడిన 18-9-63 తేదీ నుండి 22-10-63 తేదీవరకు పాడిగా మైనది. టెండరు పెట్టు 1-10-63 తేదీనుండి పొందవచ్చును. మిగతా వివరము ఖర్చియు యిదివరకు ప్రకటించబడినట్లుగానే యుండును. (సం) జె. ఎ. మర్రె,
సూపరింటెండింగు ఇంజనీరు, ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము.
టెలిగ్రాములు:
"SEELENGER" Chintapalli.
"SEELENGER" Visakhapatnam.

క్రీడారంగం

ఎం. ఇ. జి. జట్టుపై కోచ్ ఫ్యాక్టరీ గెలుపు

ఎం. యు. సి. ఫుట్‌బాల్ ఫైనల్ తొలివరుస పోటీ

మదరాస్, సెప్టెంబర్ 16: నిన్న సాయంత్రం ఇక్కడి ఎం. యు. సి. గ్రౌండ్స్‌వద్ద జరిగిన మదరాస్ యునైటెడ్ క్లబ్ సిల్వర్ జూబిలీ టూర్నమెంట్ ఫైనల్ మొదటివరుస పోటీలో ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీజట్టు 2-1 గోలులతో మదరాస్ ఇంజనీరింగ్ గ్రూప్ (బెంగుళూరు)ను ఓడించింది.

ఈ రెండు జట్లుమధ్య తిరిగి మంగళవారంనాడు పోటీ జరుగుతుంది.

గుక్క తిప్పకోకుండా యీ రెండు జట్లు హోరా హోరీగా పాగించిన ఉదాత్త 'పోటాట్నీ' 12 వేల జనం తిలకించారు. గ్రౌండు నలుదిశల వున్న గ్యాలరీలు నిండుకుండలే అయినా, రాష్ట్రంలోని ఒక్కటి ఒకేఒక ఫుట్‌బాల్ (టాఫీని గెలుచుకోవాలనే పట్టుదలతో కోచ్ ఫ్యాక్టరీ జట్టు లమేటుమైన ఉత్సాహంతో దాడి చేసింది. ఇంతవరకు ఆటను వారు యిదివరలో నిన్నడూ ప్రదర్శించినట్లు లేదు. కోచ్‌ఫ్యాక్టరీ ఆటగాళ్లు అందరూ సమాన ప్రజ్ఞతో ఆడినప్పటికీ ముఖ్యంగా ఎడుటిఎట్టుమీద దాడి సాగించటంలో థామస్, ఎదిరిని నిలువరించటంలో కువ్వస్వామి గొప్పగా ఆడారు. మరో అయిదు నిమిషాల్లో మ్యాచి ముగుస్తుందనగా థామస్ గెలుపుగోలు కొట్టారు.

ఎం. ఇ. జి. జట్టులో గోలకీపర్ సదల్ గొప్ప మెళకువ ప్రదర్శించారు.

కేరళపై ఢిల్లీ గెలుపు

జూనియర్ ఫుట్‌బాల్ పోటీలు

అలహాబాద్, సెప్టెంబరు 15: ఈసాయంత్రం యిక్కడ జరిగిన జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఢిల్లీ, 5-0 గోలులతో కేరళను ఓడించి సెమీ ఫైనల్‌లో ప్రవేశించింది.

ఇంకోమ్యాచిలో అస్సాం, రాజస్థాన్‌ను 3-0 గోలులతో ఓడించటంద్వారా క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నది.

మండల ఫైనల్లో అమెరికా

వెనిజులాపై 3-0 మ్యాచీలు ఆధిక్యం

డెన్వర్ (కొలరెడో), సెప్టెంబర్ 15: అమెరికా నిన్న యిక్కడ వెనిజులాపై 3-0 మ్యాచీల ఆధిక్యం సాధించిన ఫలితంగా డేవిస్ కప్ అంతర మండల ఫైనల్లో బ్రిటన్‌తో పోటీ చేయటానికి అర్హత సంపాదించింది.

అమెరికా డబుల్స్‌జంట యం. రీసెన్, రాల్‌స్టన్‌లు, వెనిజులా జంటను—సిమెన్ టెల్, బ్రాకమాంటీ—7-5, 8-6, 6-3 గేములలో ఓడించారు. ప్రారంభంలో జరిగిన రెండు సింగిల్స్‌పోటీలను అమెరికన్లే గెలుచుకున్నారు.

భారత, కెన్యాల నాల్గవ హాకీటెస్టు డ్రా

బొంబాయి, సెప్టెంబర్ 15: భారత, కెన్యాల మధ్య నేడిక్కడ జరిగిన నాల్గవ హాకీ టెస్టు డ్రా అయింది. ఎవ్వరూగోలుచేయలేదు. భారతజట్టును వరుసగా మూడుసార్లు గోలు లేకుండా 'డ్రా' చేయటంతో కెన్యా ప్రతిష్ఠ హెచ్చింది. మొదటి గేమును కెన్యాయే గెల్చుకొనిఉంది. అటో యిటో తేల్చివేసే అయిదవ టెస్టు గురువారంనాడు జరుగుతుంది.

భారత మహిళా హాకీ పోటీల్లో హైదరాబాద్ జట్టు

తిరువేంద్రం, సెప్టెంబరు 15: సెప్టెంబర్ 20 వ కేరళ గవర్నర్ యిక్కడి కేంద్ర స్టేడియంవద్ద ప్రారంభోత్సవం జరుపనున్న అఖిలభారత మహిళా హాకీ ఇన్విటేషన్ టూర్నమెంటులో మొత్తం తొమ్మిది జట్లు పాల్గొంటున్నాయి.

వీటిలో నిజాం కాలేజి (హైదరాబాద్) జట్టుగూడా ఉంది.

సెప్టెంబర్ 20న్న బ్యాట్స్‌మన్ రోపన్ కన్‌హై, 25 ఏళ్ల వయస్సున్న సిఖ్‌పోగ్ అనే బ్రిటిష్‌యువతిని వివాహమాడినట్లు తెలియవచ్చింది.

మగువ దుర్మరణం

అగ్రా, సెప్టెంబరు 12: నిన్న అగ్రా విమానాశ్రయమాడంలో సంభవించిన విమానసేవిక మిస్. ఐవీస్కాట్ అగ్రా విమానంలో వెళ్లవలసిన దాని కాదు. ఆఖరు నిముషంలో సుస్థిగా ఉన్నట్లు తెలిపిన తన మిత్రురాలికోసం స్థానే విమానసేవికగా వెళ్లటానికి ఐచ్ఛికంగా ముందుకు వచ్చింది.

ఉత్తర రైల్వేలో పనిచేస్తున్న మిస్. ఐవీతండ్రి శ్రీ స్కాట్, అగ్రాలో ఒకగదిలో ఉంచబడిన యీ స్మృతుల లాలూకు అవయవాలనుంచి తన కుమార్తె శవాన్ని గుర్తించగలిగారు. బోటనవేలి గోళ్లకు ఉన్న రంగును బట్టి ఆయన తన కుమార్తె శవాన్ని పోల్చారు. ఆ విమానంలో ప్రయాణంచేసిన స్త్రీ అమె ఒక్కటే.

ఆ విమానంలో తనకుమార్తె వెళ్లవలసినది కాదనీ, అది యింకో యువతి పంతులనీ, అయితే ఆమెకు సుస్థిగా చేయటవల్ల తన కుమార్తె అమెస్థానే పనిలోకి వెళ్లటానికి ఐచ్ఛికంగా ఇష్టపడ్డదనీ ఆయన చెప్పారు.

చైనీయుల ప్రవర్తన

నకోసియా సభలో రష్యా నిరసన

మాస్కో, సెప్టెంబరు 15: స్వైప్రస్‌లో జరుగుతున్న ఆఫ్రికా—ఆసియారాజ్యాల సమైక్యతా మహాసభలో సోవియట్ యూనియన్‌పై చైనా ప్రతినిధివర్గం చేసిన దాడికి సోవియట్ ప్రతినిధి తీవ్రనిరసన తెల్పారని టాస్ వార్తా సంస్థ నేడు ఇక్కడ ప్రకటించింది,

"ఈ మహాసభ కార్యకలాపాలను గమనిస్తున్న వారందరికీ, ఆఫ్రికా — ఆసియా రాజ్యాల సూత్రాలను, సంక్షేమాన్ని కాపాడేందుకు మేము సర్వదా కృషిచేస్తున్నట్లు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న జాతీయ విమోచనోద్యమాలను నిరంతరం బలపరుస్తున్నట్లు నిదిరంకాగలదు" అని సోవియట్ ప్రతినిధి శ్రీ మిర్జ్యుటూర్‌సన్ జడే తమ ప్రసంగంలో వివరించారని ఈ వార్తాసంస్థ ఉటంకించింది.

శ్రీ జడే ఆఫ్రికా ఆసియారాజ్యాల సమైక్యతా మహాసభలో సోవియట్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. మహాసభలో చైనీయులు వ్యక్తంచేసిన అభిప్రాయాలు "ఈనాటి భావాలకు ఏమాత్రం అనుగుణంగాలేవ"ని ఆయన మహాసభ ప్రతినిధులకు విశదంజేశారు.

మహాసభకు ముందుగా చైనీయులు ప్రచురించిన ఒకప్రకటన "సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మనం చేస్తున్నకృషిని సమన్యయపరచడానికిబదులు, నిఖిన్నాభిప్రాయాలకు ప్రాధాన్యం ఇచ్చింద"ని శ్రీ జడే పేర్కొన్నారు.

దీనిమూలంగా మహాసభ కార్యకలాపాలకు చిక్కులు కలిగాయనికూడా ఆయన చెప్పారు.

చైనీయులు మరొక ప్రకటనకూడా చేశారనీ, దానిద్వారా వారు "సమావేశం కార్యక్రమాలను తారుమారుచేసి, సోవియట్ యూనియన్‌పై కొత్తగా ద్వేషపూరితప్రచారం కొనసాగించారని" ఆయన ఆరోపించారు.

"చైనీయుల కట్టుకథలకు ఈ మహాసభలో కాని, ఆదుపరికాని మేము సమాధానాలు చెప్పదలచుకోలేదు" అని జడే తెలియజేశారు.

వాదోపవాదాలు

నికోసియా, సెప్టెంబర్ 14: ఆసియా ఆఫ్రికా సమైక్య వృద్ధిసాధన మహాసభలో సోవియట్ అభిమానులు, చైనా అభిమానులు తీవ్ర వాదోపవాదాలు దిగినందున తూర్పు ఆసియా ప్రతినిధులకు, ఇతరులకుమధ్య ఏకీభావం దాదాపు లేదనేభావం కలిగింది.

అణ్వస్త్ర పరీక్షనిషేధ పరిమిత ఒప్పందం సాధింపబడినందుకు హర్షిస్తూ ప్రతిపాదించబడిన తీర్మానంపై వోటింగ్‌లో చైనా, ఇండోనీషియా, శ్రీలంక, జపాన్, ఉత్తర వియత్‌నామ్‌లు పాల్గొనలేదు.

రష్యా విమర్శ

నికోసియా మహాసభలో సోవియట్ యూనియన్‌ను దూషించినారని మహాసభకై తమ రాజకీయ సిద్ధాంతాలను రుద్దడానికి యత్నించినారని "సోవెట్ స్కాయా రూసియా" అనే పత్రికలో ఒకరు ఒక వ్యాసంలో పేర్కొన్నట్లు "టాస్" ప్రకటించింది.

రష్యాపై చైనా మరొకరకమైన 'దాడి'కి కూడా ఉపక్రమించింది. 1956 లో హంగరీలో జరిగిన విప్లవాన్ని రష్యా అణచివేయడం ఖండిస్తూ "పీపుల్స్ డెయిలీ", "రెడ్‌ఫ్లాగ్" రచనలు సాగించినవి. రష్యా కిరాతకత్వాన్ని ఖండించినవి.

దక్షిణాఫ్రికా విషయంలోకూడా చైనా ధోరణి హేయనీయమైనది. ఆఫ్రికా జాతీయవాదులను బలమిచ్చి దక్షిణాఫ్రికాపై వాటి జృంభ ఆంక్షలు విధించడంవలన ఈసంవత్సరం మొదటిమూడువెలల్లో 18,50,000 పౌనుల సరుకులను దక్షిణాఫ్రికానుంచి దిగుమతి చేసుకొన్నది. 1962 మొదటి మూడు వెలలో దిగుమతికంటె ఇది 370 రెట్లు ఎక్కువ.

బుఖారెస్ట్ సమావేశంలో

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 15: బుఖారెస్ట్‌లో జరుగుతున్న అంతర్జాతీయ రేడియో, టెలివిజన్ సంస్థ సమావేశంలో చైనా ప్రతినిధి సోవియట్ యూనియన్‌ను విమర్శిస్తూ ప్రసంగించిన మీదట ఉత్తర కొరియన్లు మిత్రపోమిగతాదేశాల ప్రతినిధులందరూ నిష్క్రమించారని టాన్‌జగ్ వార్తాసంస్థ నేడు తెల్పింది.

అయితే గత సంవత్సరం మాస్కోలో జరిగిన శాంతి కాంగ్రెసుపట్ల ఈ సంస్థ వైఖరిని ఆమోదిస్తూ ప్రతిపాదించబడిన ఒక తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేసినప్పుడు చైనీయులకు మద్దతుగా తోడులేరు. ఉత్తర కొరియన్లుకూడా ఇతరదేశాల ప్రతినిధులతో కలిసి, తీర్మానానికి అనుకులంగా ఓటుచేశారు.

సోవియట్‌యూనియన్ చైనీయుల ప్రసారాలను అడ్డగిస్తోందనీ, కొన్ని ప్రతినిధివర్గాల నాయకులను దూషిస్తోందనీ చైనాప్రతినిధి ఆరోపించినట్లు టాన్‌జగ్ వివరించింది.

సభాధ్యక్షుడు శ్రీ ఆయోన్‌పాన్ చైనీయుల గోంను నిలువరించేందుకు ప్రయత్నించి విఫలుడయ్యారు. ఆపరువాత సమావేశాన్ని వాయిదా వేశారు.

సమావేశం తిరిగి ప్రారంభమయ్యాక శ్రీ పాన్ మాట్లాడుతూ, రుమేనియా అతిథ్యాన్ని చైనీయులు దుర్వినియోగం చేసుకుంటున్నారనీ, ఏవిధమైన వాగ్వివాదానికి దిగమని సమావేశ ప్రారంభంలో వారు హామీఇచ్చారనీ తెల్పారు.

గుంతకల్లు డివిజన్ సూపరింటెండెంటు వివరణ

మద్రాస్, సెప్టెంబరు 12: పాకాల స్టేషన్ తూర్పు కొసన పొరంగ మార్గము ప్రతిపాదనకు తుదిరూపము ఇవ్వబడుతున్నట్లు దక్షిణరైల్వేగుంతకల్లు డివిజన్ సూపరింటెండెంటు 8 వ తేదీన కడపలో జరిగిన రైల్వే వాడకము దార్ల సలహా సంఘ సమావేశములో తెలియజేశారు.

ఏ త్తూరు—పు త్తూరు రోడ్డుల్లో చిత్తూరుస్టేషన్ దగ్గర ఓవరు బ్రిడ్జి నిర్మాణము 1965-66 కార్యక్రమంలో చేర్చినట్లు కూడా తెలియజేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7: మ॥ 1.50; సా॥ 7: ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8: మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, సెప్టెంబర్ 18

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని పురందరదాసు కీర్తనలు 6-55 సూక్తి ముక్తావళి 7-15 హరి శ్రీనివాసశర్మ: సమాజిక్ 7-40 జి. వి. శ్రీరాములు: సితార్ 8-15 దేశభక్తి పాటలు 8-30 పేలం డి. చెల్లం అయ్యంగార్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం, స్త్రీల కార్యక్రమము 1-30 జి.వి. శ్రీరాములు: సితార్ 1-40 హిం. వా 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 సాంతీయ వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 కన్నడ (శోభలకు 7-15 ఆదాన్ ప్రదాన్: తెలుగూ సాహిత్యమేపీర్‌కావ్య ఉదాహరణాత్మక ప్రసంగం, హిందీ 7-30 బి వలె 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 జిమ్మే వహాల్ ఖీవ: హీంజీ, హిందీ నాటిక 10-15 జి. వి. శ్రీరాములు: సితార్ 10-35 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

(252.1 మీ.)

(89. 42 మీ.)

ఉ. 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీ.)

8-00 ఎ వలె 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీ)

మ. 12-30 ఎ వలె 2-0 వాతావరణ సూచన వోరి శ్రీనివాసశర్మ: పయోలిన్ 2-30 ప్రసారసమాప్తి.

(60.12 మీ.)

సా. 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వీణాయుగం: వీణ విద్వాంసులు 8-00 ఎ వలె 8-55 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-25 విరామసంగీతం 9-30 ఎవలె 10-30 ఎ వలె 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం, కదంబ కార్యక్రమము 7-30 ఎల్. కృష్ణమూర్తి: వీణ ఆర్. రామనాథన్ పయోలిన్ 8-15 హైదరాబాద్ వలె 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా. 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బొమ్మరిల్లు పాటలు: 7-45 రణదుందుభి సంగీతరూపకం 8-00 ఉప్పొంగిపోయింది గోదావరి సంగీత రూపకము 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 వాద్య సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం చైనాభూతాలు 9-25 మణిమాల 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-40 లలిత సంగీతం వి. సరస్వతి 10-00 ఆర్. కృష్ణమూర్తి: వీణ 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడలోగర్ 7-00 అరుల్‌వాక్కు: మత్రగంథ పఠనం 7-05 వాద్యసంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త. వా. 7-30 టి. కె. రాధాకృష్ణన్: వేణువు 8 మధురగీతం 8-15 (ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు: స్త్రీలకు 1-00 పెణ్ణులగం (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-5 వాతావరణ సూచన గలమంజరి 2-0 త. వా. 2-10 ఉన్నత పాఠశాలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 లక్ష్మి రాజగోపాల్ 6-05 ప్రాంతీయ కెయిదిగల్ 6-15 కెయిది కుటిప్పగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 కెయిది అరంగం 7-45 తిరుచ్చినలె 8-00 లక్ష్మి రాజగోపాల్ 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 మద్రాసులో రగ్‌బీ టోర్నమెంటు ప్రారంభం 8-50 వాద్య సంగీతం 9-00 చిదంబరం ఎస్. కృష్ణమూర్తి 9-30 మెల్లిశై 3-45 తిరుపానిదురై ఎ. అణ్ణామలై: నాదస్వరం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

మద్రాసు (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఘణిత్రుడునాడు రూపకం 7-45 మెల్లిశై 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1-00 కదంబం 1-40 సమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వలె 2-40 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన నాణెయ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 రాజేశ్వరి మాడిరం నాటిక (తమిళం) 6-50 కదంబం 7-15 బృందగానం 7-30 చిదంబర 7-45 జాతీయ జాగ్రత్తకి చేరుచుక్కలు: ప్రసంగం 8-00 ఉప్పొంగిపోయింది గోదావరి నాటిక (విజయవాడనుండి రిలే) 8-35 ఎ. నారాయణ అయ్యర్ గోటువాద్య 9-05 నేటి విశేషాలు 9-15 భారతదేశం చైనాభూతం 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

* * *

గురువారం, సెప్టెంబరు 19

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 ఉదాసవుపాట 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 లలిత సంగీతం 7-45 రాధ, జయంతిమ్మ 8-15 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 సినీరంగ వార్త చిత్రం, నిలయవిద్వాంసులు 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం 7-15 మరాటీ (శోభలకు 7-30 బి వలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 రేడియో వార్తా సమీక్ష (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశం 9-15 భారతదేశం—చైనాభూతం 9-25 విరామ సంగీతం 9-30 (ఢిల్లీనుండి రిలే) 10-00 సంగీత రూపకములనుండి పాటలు గొల్లకలవం 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 మీ. 60.98 మీ)

ఉ॥ 6-45 ఎవలె 7-15 సంగీతమంజరి 7-30 ఎవలె 8-15 ప్రసారసమాప్తి.

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎవలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 1-50 తె.వా. 2-00 మధుర గీతం 2-10 ఎవలె 2-40 ప్రసారసమాప్తి.

(211.3 మీ. 60.98 మీ)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన, 6-30 కార్యక్రమ వివరణ 6-35 ఉత్తుక్కాడు కె. కల్యాణసుందరం: పయోలిన్ 7-15 వీణాయుగం 7-30 పిచ్చమ్మాల్ నిత్యశ్రీ 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే) 8-30 (శోభలకోరికపాటలు 8-55 నేటి విశేషం 9-30 (ఢిల్లీనుండిరిలే) 10-00 ఎవలె 10—35 ప్రసారసమాప్తి. జనగణమన.

దొంగమందుల ఉత్పత్తి నిరోధం

లోక్‌సభలో కొన్ని సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: దొంగ మందులను ఉత్పత్తిచేసేవారికి యావజ్జీవ కారావాసము, బహిరంగంగా కొరడాదెబ్బలు—మొదలైన శిక్షను విధించాలని లోక్‌సభలో ఓకుదులు—లంగ రాగాలు బిల్లుపై పరిశీలకసంఘం సభ్యులున్నిగూర్చి ఆరోగ్యమంత్రి డా. సుబ్బారాయన్ ప్రతిపాదించిన తీర్మానం పోటీ పర్చలో కొందరు సభ్యులు సూచించారు.

దొంగమందులను తయారుచేసే మందుల ఉత్పత్తిదార్లకు లైసెన్సులనుగూడా రద్దు చేయాలని శ్రీ కర్పూర్ కోరారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డా. సయ్యాద్ ఇట్లా అన్నారు. "మందులు శాస్త్రయుక్తంగా ఉత్పత్తి కానందులను ఏటుగా ఈ సవరణ బిల్లును తెచ్చాము. కల్తీమందుల ఉత్పత్తిని నిరోధించడానికిగాను ఈ బిల్లుమందుల ఉత్పత్తిదార్లకు విధించవల్సు శిక్షలు కఠినం చేయబడుతున్నాయి. ఈ బిల్లుప్రకారం కల్తీ మందులు ఉత్పత్తిదార్లకు గరిష్ఠం 10 సంవత్సరాలు కారావాసం శిక్షవిధించే వీలువుంది. అందేగాక ఈబిల్లుక్రింద సాంకేతికుల మండలి ఒకటి ఏర్పడుతుంది."

కర్నూలు, సెప్టెంబరు 16: వైసంఘ సర్వసభ్య సమావేశము ఇటీవల శ్రీ వై. పాపన్న అధ్యక్షతన జరిగినది. సూచన కార్యవర్గానికి క్రిందివారిని ఎన్నుకోవడమైనది: శ్రీయుతులు బి. జి. ఎల్లయ్య (అధ్యక్షుడు, కోశాధికారి) వై. పాపన్న (ఉపాధ్యక్షుడు), బి. సి. మద్దన్న, వి. సుబ్బారాయుడు (కార్యదర్శులు); డి. గిడ్డయ్య, డి. సి, సుబ్బన్న, పి. హనుమంతు బి. నారాయణప్ప, డి. వెంకట్రామయ్య, బి. కృష్ణమూర్తి.

(ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం: 7-30 ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 రేడియో వార్తా సమీక్ష (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశం 9-15 భారతదేశం—చైనాభూతం 9-25 విరామ సంగీతం 9-30 ఎవలె 10-30 ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడలోగర్ 7-00 అరుల్‌వాక్కు: 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 ఉత్తుక్కాడు కె. కల్యాణసుందరం: పయోలిన్ 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మహిళామండలి 1-30 గానమంజరి 1-40 హిం. వా 1-50 వాతావరణ సూచన 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 తిరువ్వలివనం బి. యతిరాజిశ్శ్రీ: నాదస్వరం 6-05 ప్రాంతీయ కెయిదిగల్ 6-15 కెయిది కుటిప్పగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-00 కెయిది విళక్కం 7-15 త. వా. 7-30 నావోలమన్రం 7-40 పాడి వయుగువోం 7-50 కావ్యకట్టి చిత్రం 8-15 గీత మంజరి 8-30 రేడియో వార్తా చిత్రం 8-40 వాద్యసంగీతం 8-45 క్రీడాసమీక్ష 8-50 వాద్య సంగీతం 9-00 పిచ్చమ్మాళ్ విశ్వనాథ్ 9-30 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

మద్రాస్ (బి)

(211.3 మీ. 60.98 మీ)

ఉ॥ 6-45 ఎవలె 7-15 సంగీతమంజరి 7-30 ఎవలె 8-15 ప్రసారసమాప్తి.

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎవలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 1-50 తె.వా. 2-00 మధుర గీతం 2-10 ఎవలె 2-40 ప్రసారసమాప్తి.

(211.3 మీ. 60.98 మీ)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన, 6-30 కార్యక్రమ వివరణ 6-35 ఉత్తుక్కాడు కె. కల్యాణసుందరం: పయోలిన్ 7-15 వీణాయుగం 7-30 పిచ్చమ్మాల్ నిత్యశ్రీ 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే) 8-30 (శోభలకోరికపాటలు 8-55 నేటి విశేషం 9-30 (ఢిల్లీనుండిరిలే) 10-00 ఎవలె 10—35 ప్రసారసమాప్తి. జనగణమన.

మరి యిప్పుడు.....
ఉక్కుతో తయారైన కిటికీలు, తలుపులు
ఎవరెవరికి యే యే పరిమాణములో కావలెనో.



మాత్రం సంప్రదించండి

హెర్క్యులిస్ రోలింగ్ షట్టర్స్ (ప్రైవేట్) లి॥
తయారు చేయువారు:
* రోలింగ్ షట్టర్లు * కొలాప్సబుల్ గేట్లు * కొలాప్సబుల్ షట్టర్ గేట్లు * వెంటిలేటెడ్ రోలింగ్ గ్రిల్సు.
103 లోహ భవన్, పి. డి'మెల్లో రోడ్, బాంబే-9.
ఫోన్: ఆఫీసు: 322698.
వర్క్స్: 581820 టెలి: "HERCUROLL"
ముఖ్య నగరము లన్నిటిలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను
RPC

అమరాపురం పంచాయితీ ప్రకటన

ఈ క్రింద కనువరచిన పనులు చేయించుటకు రిజిస్టరు కంట్రాక్టర్లనుండి సీలువేయబడిన టెండర్లు 20-9-63 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు అమరాపురం పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచే గాని, వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకోబడును. ఇతర కండిషనులు ఆఫీసు పని చేయు వేళలలో పొందవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	వెల్లించవలసిన పనిపూర్తిచేయు డిపాజిట్టు	పనిపూర్తి చేయవలసిన గడువు
		రు.	రు.	
1.	జీనిగాండ్ల సందులో బండలువరచు పని	3200/-	160/-	3

వ్యవసాయం విద్యావ్యాప్తి దేశాభివృద్ధికి ముఖ్యం

మైసూరురాష్ట్రంలో బడిపిల్లల మధ్యాహ్న భోజనపథకానికి బాల్స్ ప్రారంభోత్సవం

బెంగుళూరు, సెప్టెంబర్ 16:

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ఈమధ్య ఇక్కడికి సమీపంలోని బుడిగిరి అనే గ్రామంలో మైసూరురాష్ట్రపు బడిపిల్లల మధ్యాహ్నభోజనాల పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ ఏ దేశ ఆర్థికాభివృద్ధికైనా వ్యవసాయం, విద్యావ్యాప్తి పునాదివంటి వన్నారు.

ఈ గ్రామంలోని బడిపిల్లలకు రాయబారి బౌల్స్ దంపతులు ఉప్మా, పాలు పంపిణీచేసి ఈ పథకానికి ప్రారంభోత్సవం గావించారు. ఈ పథకాన్ని మైసూరురాష్ట్రప్రభుత్వమూ కేర్ (కోఆపరేటివ్ ఫర్ అమెరికన్ రిలీఫ్ ఎవ్రివ్హేర్) సంస్థ కలిసి నిర్వహిస్తున్నవి.

ఈ సందర్భంలో రాయబారి బౌల్స్ ప్రసంగిస్తూ ఇట్లా అన్నారు. "ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరపటం నాకు ప్రత్యేకంగా సంతోషం కల్గిస్తున్నది. ఎందుకంటే ఈ పథకంద్వారా, దేశాభివృద్ధికి ప్రాథమికములు వంటివగు రెండు ముఖ్యఅంశాలను జతపరచటం జరుగుతున్నది.

దేశాభివృద్ధికి వ్యవసాయం విద్య పునాది వంటివన్నారు శ్రీ బౌల్స్, వ్యవసాయరంగంలో పుష్కలత్వమూ, విద్యావ్యాప్తి లేకుండా ఏ దేశమూ వృద్ధిచెందదు; మనజాలదు. అని వక్కాణించారాయన.

శ్రీ బౌల్స్ చెప్పిన ఈ మాటలను ప్రస్తావించి మైసూరుముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి, ఈ పథకాన్ని ప్రారంభించటం "మైసూరు రాష్ట్రపు నిర్బంధ ప్రాథమిక విద్యా కార్యక్రమంలో ఒక ముఖ్య ఘట్టం" అన్నారు.

గ్రామాలలో పుస్తకాలు, పలకలు, చేతిరాతానికి దుస్తులు లేక పిల్లలు బడిబిడిసి నందర్భాలు తరచు ఏర్పడుతుంటవన్నారు శ్రీ కంఠి.

"ఈ అవసరాలను ప్రభుత్వం తీరుస్తున్నది. ఇప్పుడు 'కేర్' సరిపడినవారు ఈ ఆహార పదార్థాలను సహాయంగాఇచ్చి చేూరుస్తున్న ప్రోత్సాహంవల్ల మరింతమంది పిల్లలు పాఠశాలలకు వెళ్లగల్గుతారు.

"కేర్ సంస్థవారి ఈ సహాయ కార్యక్రమం స్థానిక స్కూలు గవర్నమెంటు కమిటీలవారు మరింత కృషిచేయటానికికూడా ప్రోత్సాహం కలిగిస్తుంది.

"వీటి ఫలితంగా మన పిల్లల ఆరోగ్యం బాగా ఉంటుంది. వాళ్లు బాగా చదువుకోగల్గుతారు." అన్నారు మైసూరు విద్యాశాఖ మంత్రి.

ఈ మధ్యాహ్న భోజన పథకంవల్ల మైసూరురాష్ట్రంలోని 7,500 పాఠశాలలోని ఐదు లక్షల మంది బాలబాలికలకు మధ్యాహ్నం ఆహారం లభిస్తుంది. ఇండియాలో 'కేర్' కార్యాలయం డైరెక్టర్ డాక్టర్ ఎవిన్ క్లైన్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ కేర్ సంస్థ ఈ పథకంక్రింద మైసూరు రాష్ట్రానికి 2,20,00,000 పౌనుల పాలు, ఉప్మా పిండి (కర్డ్మాల్). శాఖాహారం అందజేస్తుందని తెలిపారు.

అయితే, "కేర్ సంస్థ ఒక్కటే ఈ కార్యక్రమం అంతా నిర్వహించజాలదు. పంపిణీ చేయటానికి ఆహార పదార్థాలు ఉన్నంత మాత్రాన ఈ ఆహారకార్యక్రమం జరగదు." అని అన్నారాయన.

"బాల బాలికల పట్ల ప్రభుత్వ వైఖరిని బట్టి ఈ కార్యక్రమ సాఫల్యమైనా, వైఫల్యమైనా ఆధారపడి ఉంటుంది. బడిపిల్లల మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని లక్షలు ఖర్చుపెట్టి నిర్వహించటానికి ప్రభుత్వం సిద్ధపడితే ఇది జయప్రదమవుతుంది" అన్నారు డాక్టర్ క్లైన్.

ఈ ఆహార పదార్థాలు భారత దేశపు బాలబాలికలకు అమెరికన్ ప్రజలు విరాళంగా ఇచ్చారనీ, అమెరికన్ ప్రజలు తమ సంస్కృతి చరిత్రనుంచి వేర్చుకున్న గుణపాఠాలే వారిని దాతృత్వానికి ప్రోత్సహించిందనీ, రాయబారి బౌల్స్ అన్నారు.

ముంబయి సంవత్సరాలనాడు అప్పటి అమెరికా ప్రెసిడెంట్ ఫ్రాంక్లిన్ రూజ్వెల్టు కాలంలో ఇటువంటి కార్యక్రమం అమెరికాలో ప్రారంభించబడిన వృత్తాంతాన్ని ఆయన వివరించారు.

ఈనాడు నాల్గుకోట్ల మంది అమెరికన్ బాలబాలికలకు స్కూళ్లలో మధ్యాహ్నం భోజనాలు పెడుతున్నారని, శ్రీ బౌల్స్ వెల్లడించారు. మా వ్యవసాయ పనిపట్ల ప్రజలందరికీ సమతా భావంతో వంపిణీ చేసికొనటం గురించి 30 ఏళ్ళనాడు మేము నేర్చుకొన్నాము అన్నారాయన.

నేడు ఈ పంటలను ప్రపంచంలో పరిపంచుకొనటం నేర్చుకొన్నాము. రోజుకొక వార్త చొప్పున అమెరికానుంచి ఇండియాకు ఆహారపదార్థాలు తీసుకొస్తున్నాము. ఏటా అమెరికాలో వందే గోధుమలో 30 శాతం ఇతర దేశాలకు పంపబడుతున్నవి.

కేర్ సంస్థనుండి 70 లక్షల మంది భారతీయ బాలబాలికలకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాలు లభిస్తున్నవి.

అయితే ఆహార పదార్థాలు ఇచ్చినంత మాత్రాన సరిపోదు, వ్యవసాయ శాఖవారు తమ ఆహార పదార్థాలను బిల్లాలకు పంపిణీ చేయాలి. 7,500 మంది ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినులు పిటిసి ఎనిమిదవ విద్యార్థులకు వంటచేస్తారని, అన్నారు శ్రీ బౌల్స్.

ఈ ఉద్యోగులకు, మైసూరు ప్రజలకు అమెరికా ప్రజలు కృతజ్ఞత తెలియజేస్తారు. ఎందుకంటే ఈ కార్యక్రమాన్ని రూపొందించింది, దానిని అమలు పరచేది వీరే.

కృష్ణానదికి వెల్లువ

1000 మందిని వేరొకచోటికి తరలింపు

నాగపూర్, సెప్టెంబర్ 15: కృష్ణానది వరదనీరు మోకాలిలోతు వరకు నిలబడి ఉన్నందున కాంక్రీటింగ్ పెంటు ప్రాంతానికి చెందిన గోబరాపూర్ ప్రాంతీయులను 1000 మందికి పైగా అచటినుండి ఖాళీ చేయించారు. ఈ ప్రాంతం నాగపూర్‌కు సమీపంలో ఉన్నది.

నిన్నటిరోజు నది నీటిమట్టం 919 అడుగులకు చేరుకున్నది. ఇది ప్రమాదపు స్థాయికి ఒక అడుగు తక్కువ. నేటి ఉదయం నీటిమట్టం ఒక అడుగుతగ్గి 918 అడుగుగా నమోదు అయినట్లు అధికార వార్తలు తెల్పుతున్నాయి.

ఇవటికి 40 మైళ్ళ దూరంలో ఉన్న భండారాలో వైనగంగనది వరదప్రవాహం యింకా తగ్గలేదు. నాగపూర్–కలకత్తా జాతీయ రహదారిపై బస్సు రాకపోకలకు నిన్నటినుండి అవరోధం ఏర్పడింది.

చాందా జిల్లాలో వైనగంగ ప్రవాహం ఇంకా పెరుగుతున్నది. గడ్చిరోలి, సిరోంచా తహసీల్‌లకు ప్రమాదం ఏర్పడింది. వైనగంగ ప్రవాహం పెరుగుతున్నట్టు బిల్లా కలెక్టరు చందా గ్రామానికి హెచ్చరికచేశారు.

సుప్తముఖిలో బోటు ప్రమాదం

కలకత్తా, సెప్టెంబరు 15: 24 పరగణాల జిల్లాలోని సుప్తముఖి నదిలో బోటు ప్రమాదం జరిగి ఇద్దరు మనుష్యులు చనిపోయారు. బోటులో మొత్తం 12 మంది వున్నారు. వీరిద్దరు తప్ప తక్కిన వారంతా ఈదుకు వచ్చి చేరుకున్నారు.

చనిపోయినది ఒక స్త్రీ; ఆమె బిడ్డ.

మద్రాస్-హైదరాబాద మధ్య ఉదయపు విమాన సర్వీసు

విజయవాడకు డకోటాలు: ఐ.ఏ.సి.కి ఆంధ్రవాణిజ్యమండలి విజ్ఞప్తి

మదరాస్, సెప్టెంబర్ 15: మదరాస్, హైదరాబాదు నగరాలమధ్య ఉదయవేళల్లో విమానాలు నడిపించవలసిందిగా ఆంధ్ర వాణిజ్యమండలి ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేసింది.

ఈసర్వీసును ఢిల్లీతోగూడా కలపటం మరింత ప్రయోజనకరంగా ఉండగలదనిపించింది. ఈ రకమైన విమానసర్వీసును ప్రవేశపెట్టటంవల్ల మదరాస్‌వ్యాపారస్థులు ఉదయం హైదరాబాద్‌వెళ్లి, అదేరోజు సాయంత్రం తిరిగి రావటానికి వీలుంటుందని ఆంధ్రవాణిజ్యమండలి సూచించింది:

ఈ విమానాలు ఉదయం 6 గంటల ప్రాంతంలో మదరాస్‌నుంచి అయిదేళ 7–30 నిముషాలు అవాయం హైదరాబాదు చేరుకొని మధ్యాహ్నం 12 గంటలోగా ఢిల్లీ చేరుకొనవచ్చునని ఈ మండలి తెలిపింది. దీనివల్ల మదరాస్, హైదరాబాద్ నగరాల్లోనివారు వ్యాపారపు పనిమీద తదితర అధికారపనులమీద ఢిల్లీ వెళ్ళటానికి సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నది. తిరుగుప్రయాణంలో ఆ విమానాలు, సాయంత్రం 5–30 నిముషాలు అవాయం హైదరాబాద్‌లో బయలుదేరి సుమారు 7 గంటల ప్రాంతంలో మదరాస్‌కు చేరుకొనవచ్చునని సూచించింది.

అక్టోబర్ 1 నుంచి మదరాస్, విజయవాడమధ్య వారానికి రెండుసార్లు డకోటా సర్వీసు ప్రవేశపెట్టవలసినదిగాగూడా ఆంధ్ర వాణిజ్యమండలి కార్పొరేషన్‌ను కోరింది.

మద్రాసు-విజయవాడ విమాన సర్వీసులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 13: వచ్చేనెల 1వ తేదీనుంచి విజయవాడ–మద్రాసుమధ్య ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ విమాన సర్వీసును ప్రారంభింపనున్నారు. ఇప్పుడు హైదరాబాదు–విశాఖపట్టణంమధ్య విమానాలు నడచే రోజులలోనే కొత్త సర్వీసునుకూడ నడుపుతారని తెలుస్తోంది. మద్రాసునుంచి ఇక్కడికి వచ్చిన విమానం విశాఖపట్టణం నుంచి వచ్చే విమానంవరకు ఆగి, తిరిగి మదరాసు బయలుదేరుతుందనికూడ తెలుస్తున్నది.

అయితే ప్రస్తుత ట్రాఫిక్‌నుబట్టిచూస్తే ప్రస్తుతం హైదరాబాదునుంచి విశాఖపట్టణం వెళ్లే విమానం యింకమీంచు పూర్తిగానే నిండిపోతోంది. అందువల్ల మద్రాసునుంచి విశాఖపట్టణంవెళ్లే ప్రయాణీకులకు దానిలో తగినంత స్థలంఉండదు. ఇందువల్ల మద్రాసు విశాఖపట్టణంమధ్య ప్రత్యేక సర్వీసుకు వేరు రోజులలో పెడితే, ప్రయాణీకులకు సౌకర్యంగా ఉండగలదని భావించబడుతోంది.

విశాఖ–విజయవాడ సర్వీసు రోజులను మార్చే ఉద్దేశం ఉన్నట్లుతెలుస్తోంది. ప్రస్తుతంసోమ, గురువారాలు ఉండేఈసర్వీసును ఆదివారాలకు మార్చాలని యోచన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మార్పు ఇక్కడి ప్రయాణీకులకు చాలాఖర్చుగా ఉంటుందని తెలుస్తోంది. ఇలాంటి అసౌకర్యంవల్ల విమాన సర్వీసుకు రద్దీ అంతగా ఉండదేమో అన్న సందేహంకూడ ఉంది. అందువల్ల యిప్పటి రోజులను మార్చడం ఇక్కడ ఎవరికీ అభిమతం గాలేదు.

భారత గస్తీలపై పాక్ కాల్పులు

ఒక కార్మికుని మృతి

కరీంగంజ్, సెప్టెంబరు 15: లాంతిల్లా ప్రాంతంలో దుమాబారిసరిహద్దులవద్ద భారతీయ గస్తీదళంపై పాకిస్తానీ రైఫిళ్లు నేటిఉదయం కాల్పులు సాగించాయి.

ఈ కాల్పులలో సమీపంలోవున్న రేయాకు లోటలో పనిచేస్తున్న ఒక కార్మికుడు మరణించాడు.

తిరిగి మధ్యాహ్నంగూడా పాకిస్తానీలో ఇట్లాగే కాల్పులకు పూనుకున్నట్లు తెలియవస్తున్నది.

కాల్పుల వివరాలేమో ఇంకా తెలియరావడం లేదు.

జోర్హాట్, సెప్టెంబరు 15: నాగ భూమిలోని మొకోక్‌చుంగ్ జిల్లాకు చెందిన 'లకుని' గ్రామ కాపరున్నుణ్ణి భారత సరిహద్దు రక్షకులు అరెస్టు చేశారు.

అవినీతి నిర్మూలనకు వివిధస్థాయిల్లో సంఘాలు

రాష్ట్రప్రభుత్వాలకు కాంగ్రెసుపార్టీ వ్యవహారాల సంఘం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: వివిధ స్థాయిలలో అవినీతి నిర్మూలనా సంఘాలను ఏర్పాటుచేయటానికి ప్రభుత్వ వ్యవహారాలు నిర్వహణలో జాప్యం తొలగించటానికి రాష్ట్రప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలని 11 మంది సభ్యులతో కూడిన కాంగ్రెసుపార్టి వ్యవహారాల సంఘం కోరింది. సంఘం నేడిచట సమావేశమైనది.

పార్టీయంత్రాంగం వివిధ స్థాయిలలో సమర్థవంతంగా పనిచేయటానికి అవసరమైన చర్యలకు గురించి సంఘం నిర్ణయాలను తీసుకున్నది.

కార్యక్రమ ఉపసంఘం తయారుచేసిన ముసాయిదాను ప్రాతిపదికగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాటిని అఖిలభారత కాంగ్రెసు ఆచరణలో పెడుతుంది.

రాష్ట్రస్థాయిలో ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు, పార్టీ ప్రతినిధులు ఇద్దరు, ముఖ్యమంత్రి, మరోఇద్దరు మంత్రులు, కేంద్ర పార్లమెంటుసభ్యులనుండి ప్రతినిధిగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేయటానికి సంఘం నిశ్చయించింది. ఈ సంఘం పార్టీవిధానాలు, కార్యక్రమాలకు సంబంధించిన విషయాలు, తదితర విషయాలను చూసుకుంటుంది.

కాంగ్రెస్ జాతీయ, అంతర్జాతీయ, సాంఘిక, ఆర్థికవిధానాలను ప్రచారంలోకి తేవటానికి వీలున్న అన్ని స్థాయిలలో యంత్రాంగాలను వెలకొల్పుతారిచాడు.

కార్యకర్తల శిక్షణావిభాగం గూర్చి సూచించటానికి ఉన్నతాధికార్ల సంఘాన్నికూడా నెలకొల్పనున్నారు.

ప్రణాళికారచన, విదేశాంగ వ్యవహారాలు ముప్పగు విషయాం పరిశీలనకు పరిశీలనా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటికి ప్రోత్సాహం యిస్తారు.

అవినీతి నిర్మూలన విషయంలో పార్టీ స్థాయిలో పార్లమెంటు సభ్యుల మందరి ముగ్గురు సభ్యులతో అవినీతి నిర్మూలనా సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ప్రభుత్వ స్థాయిలో వివిధ పరిపాలనా స్థాయిలలో ఇటువంటి సంఘాలను ఏర్పాటు చేయాలని నిశ్చయించారు.

1062 నాటి ఎన్నికల ప్రణాళికను పరిశీలించటానికి ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులుసహా సభకు హాజరైనవారిలో శ్రీయుతులు లెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, మొరార్జీదేశాయ్, జగ్జీవన్ రామ్, సంజీవరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధి, యు. ఎన్. ఢేబర్, అతుల్యఘోష్, కామరాజ్, ఎస్. కె. పాటిల్, బి. సత్యనారాయణ్, జగజ్జీవన్‌రాం ఉన్నారు.

కాంగ్రెస్ ఉపసంఘం సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: కాంగ్రెస్ లంగిలంగిర్యాగ ఉపసంఘం నేడు సమావేశమై ఒక గంటపాటు చర్చలు జరిపింది.

ఒరిస్సా ఉపముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రాపై నమోదైన అవినీతి ఆరోపణలను గూర్చిన నిర్ణయాన్ని ఈ ఉపసంఘం వారు వాయిదావేశారు. రాష్ట్రీయ పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ఈ ఆరోపణలగూర్చి పరిశీలనజరుపుతున్న కారణంవల్ల ఇది ఇట్లా వాయిదాపడినట్టు కాంగ్రెస్‌సంస్థ ప్రతినిధి తెలియజేస్తున్నారు.

శ్రీ మిత్రా పార్టీ నాయకత్వం ఎన్నికలలో పోటీ చేయమన్నా లేదా అడగ్గా, అందుకు ప్రతిబంధకం ఏమీలేదు. ఈ ప్రతినిధి చెప్పారు.

ఢిల్లీలో కుంభవృష్టి

8 ఇళ్లు పతనం: 6 గురికి గాయాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: నేటి ఉదయంనుండి ఢిల్లీ, పరిసరాల్లో విపరీతమైన వర్షాలు కురుస్తున్నాయి. పెనుగాలులు వీస్తున్నాయి.

రాత్రి 9 గంటల సమయానికి 12 గంటలలో సుమారు 14 సెం.మీ. వర్షపాతం ఉన్నట్టు సఫ్దర్‌గంజ్ ప్రయోగశాలలో నమోదుయింది.

పాత ఢిల్లీలో 8 ఇళ్లు నేలకూలాయి. ఇద్దరు పిల్లలతోసహా మొత్తం 6 గురికి స్వల్పగాయాలు తగిలాయి.

చెట్లు విరిగి రోడ్లకు అడ్డంగా పడి ఉన్నాయి. పల్లపుప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఆటస్థలాలు, ఆరుబయలు ప్రదేశాలు నదులుగా రూపొందాయి.

వానలు విడవకుండా పడతాయని ఒక్కోసారి కుంభవృష్టిగా కురుస్తాయని, పెనుగాలులు కూడా ఉంటాయని నేటి వాతావరణ సూచనవల్ల తెలుస్తున్నది.

డాక్టర్ వృత్తి చేయండి!

విరమకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY



ఆంధ్ర, బీహారు, కేరళ, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాలనుంచి కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఢిల్లీకి వచ్చి, పార్లమెంటుకు తమ అర్జీలను అందజేసిన 50 - 60 వేలమంది ప్రదర్శకులు రామలీలా గ్రౌండ్స్‌లో సభ జరిపారు.

మద్రాసు వార్తలు

ఫిలిం పరిశ్రమలో ప్రభుత్వ జోక్యం

మేధి అభిప్రాయం: 1962 నటీనటులకు బహుమతులు

మద్రాసు, సెప్టెంబరు 15: ఫిలిం పరిశ్రమ సక్రమంగాను, ప్రశంసనీయంగాను వ్యవహరిస్తున్నంతకాలం ప్రభుత్వం జోక్యం చేసుకోవలసిన అవసరం వుండదనే తాము భావిస్తున్నామని గవర్నరు శ్రీ విష్ణురామేధి నేటి సాయంత్రం సివియాగార్డెన్స్‌లో 1962 నాటి ఉత్తమ నటీనటులకు, దర్శకులకు, సంగీతకారులకు, బహుమతీ ప్రదానంగావిస్తూ పేర్కొన్నారు.

ఫిలిం ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది. ప్రార్థనానంతరం అధ్యక్షులు శ్రీ ఎ. అరుణాచలం స్వాగతమిస్తూ ఫిలిం పరిశ్రమకు ప్రత్యేకంగా మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తే ఎగుమతి–దిగుమతులు ముడిఫిలింపంపిణీ, సెన్సారింగ్, వగైరా విషయాలు పరిష్కరించే అవకాశం పుట్టుతుందనీ గవర్నరు దక్షిణాది భాషలలో సినిమాలపై సంఘం ఇకముందునగూడా జరిపిస్తూనే వుంటుందని చెప్పారు. గవర్నరు ప్రసంగిస్తూ ఫిలిం పరిశ్రమను అభివృద్ధికై కృషిచేస్తున్న వారిని అభినందించారు. నలుచిత్రాలు ప్రజలను సన్నిహితులనే స్తాయని, నాలుగు భాషలవారు కలిసి ఇలా చేసుకోవడం క్రమంగా జాతీయసమైక్యతకు దోహదమిస్తుందని అన్నారు. అంతర్జాతీయపోటీలో గెలుపొందడానికి వీలుగా ఉత్తమచిత్రాలు నిర్మాణం కాగలదన్న ఆశను వెలిబుచ్చారు.

శ్రీ నాయుడు సంఘచరిత్రను సమీక్షించారు. మొదట్లో కథానాయకునికి, నాయికకి, మాత్రమే బహుమతులిచ్చేవారని, తరువాత ఇతర నటీనటులకు, సంగీతదర్శకులకు, కూడా ఇవ్వాలన్న ప్రతిపాదన ఎలా పెరిగిందీ వివరించి చెప్పారు. శ్రీమతి పంతులు కైలాసం, మాట్లాడారు. శ్రీయుతులు భానుమతి శ్రీమతి సావిత్రి, తమిళంలో ప్రసంగించారు. ఒక్క శ్రీ పద్మనాభం మాత్రమే తెలుగులో ప్రసంగించారు. శ్రీ కోదండరామిశెట్టి కార్యదర్శి నివేదిక చదివారు.

కుమారి యు. ఇందిర, రమణి చక్రవర్తి వందన సమర్పణ ఇచ్చారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పోజు కాదనుకుని వారి బహుమతులను శ్రీమతి సావిత్రి స్వీకరించారు. తెలుగులో ఉత్తమ చిత్రంగా సీరిసంపదలు, ఉత్తమనటుడుగా శ్రీ అక్కినేని, నటిగా శ్రీమతిసావిత్రి (అరాధన) ఉత్తమ దర్శకుడుగా శ్రీ పుల్లయ్య (పిరిసంపదలు) సంగీత దర్శకుడుగా శ్రీ రాజేశ్వరరావు (అరాధన) ఫొటోగ్రాఫరుగా శ్రీ విన్సన్ (కులగౌరవాలు) హాస్యనటుడుగా శ్రీపద్మనాభం (కులకోత్రాలు) సహాయనటుడుగా గుమ్మడి (పదండి ముందుకు) నటిగా గిరిజ, బహుమతులు పొందారు. శ్రీ పుల్లయ్య బహుమతిని శ్రీ వెంకటేశ్వరరావు అందుకున్నారు. గుమ్మడి: గిరిజ, రాజేశ్వరరావు, హాజరుకాలేదు. తమిళచిత్రం అన్నైలో భానుమతికి బహుమతి లభించింది.

ఉత్తమ సౌండ్ ఇంజనీరుకు ఒకట్రాఫీని శ్రీ పి. ఎస్ శీరప్ప నెంకొల్పి గవర్నరుకు అందజేశారు. అసోసియేషన్ సభ్యులు ప్రతులు అభ్యానితులకు పంచబడినవి.

ఆంధ్రపత్రిక అభ్యుదయ కళామండలి

మద్రాసు, సెప్టెంబరు 16: ఆంధ్రపత్రిక అభ్యుదయ కళామండలి సహాయార్థం సెప్టెంబరు 17వ తేదీ శ్రీ కృష్ణాటాకీసు (మింట్), మద్రాసులో విజయా వారి 'హరిజనబజార్' (తెలుగు) చిత్రమును ప్రదర్శిస్తారు. ఈ చిత్రములో ఎన్. టి. రామారావు, ఏ. నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, గుమ్మడి, సావిత్రి, సూర్యకాంతం మొదలగు ప్రముఖ నటీనటులు నటించారు.

మదరాస్ ముఖ్యమంత్రి: సెప్టెంబర్ 24 న ఎన్నిక

మదరాస్, సెప్టెంబర్ 15: శ్రీ కె. కామరాజ్ స్థానే కొత్త నాయకుని ఎన్నుకునే నిమిత్తం, మదరాస్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ 24 సాయంత్రం 6 గంటలకు రాజాజీ హాలువద్ద సమావేశమవుతుందని తెలుస్తున్నది.

మసూచి నిర్మూలన: పాఠశాలకు ఉత్తరువులు

మదరాస్, సెప్టెంబర్ 15: మసూచి నిర్మూలన వారోత్సవాలను సెప్టెంబర్ 25 నుంచి ఉచితరీతిని జరుపవలసినదిగా కోరుతూ రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలు, తదితర విద్యాసంస్థల అధిపతులకు మదరాస్ విద్యాశాఖ ఉత్తరువులు జారీచేసింది.

ఈ పాఠ్యక్రమం, మదరాస్ నగరంలోను, చెంగల్పట్టు, ఉత్తరార్కాటు జిల్లాలలోను పూర్తియయినట్లుగూడా విద్యాశాఖ తెలియజేసింది.

స్వర్ణకారులకు జీవనోపాధి

కొత్తూరి సీతయ్య అధ్యక్షుడుగా సంఘం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 15: బంగారు నియంత్రణంవల్ల నిరుద్యోగులైన స్వర్ణకారులకు జీవనోపాధిని కల్పించేనిమిత్తం 45 మంది సభ్యులతో శ్రీ కొత్తూరి సీతయ్య అధ్యక్షులుగా, శ్రీ కె. మహాదేవారి ప్రధానకార్యదర్శిగా "స్వర్ణకార సహాయ సంహాసంఘం" ఏర్పాటు చేయబడింది.

సువర్ణ నియంత్రణంవల్ల ఈ నిరుద్యోగులైన దాదాపు 2 వేల పైచిలుకు స్వర్ణకారుల స్థితిగతులనుగూర్చి ఆలోచించడానికి హైదరాబాదు వైశ్యభవనంలో శ్రీ బొజ్జల నరసింలు అధ్యక్షతను సభ జరిగింది. దాదాపు 200 మంది స్వర్ణకార ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ సీతయ్య, శ్రీ వరదయ్య, శ్రీ బాబీరావ్‌వర్మ, శ్రీ రజ్‌పాల్, శ్రీ కె. వి. కేశవులు మొదలైనవారు జంటనగరాలలోని స్వర్ణకారుల అవస్థలనుగూర్చి, సమస్యలనుగూర్చి మాట్లాడారు.

స్వర్ణకారుల పునరావాసంనిమిత్తం కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు డబ్బు మంజూరుచేసినా, ఆడబ్బును ఖర్చుపెట్టేందుకుమాత్రం ఇంకా చర్యలు గైకొనబడలేదని శ్రీ కె. వి. కేశవులు పేర్కొన్నారు.

ఇన్ని ఎటువంటి ఆలస్యములేకుండా నిరుద్యోగులైన స్వర్ణకారులకు పునరావాస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఈ సభవారు ఒక తీర్మానం చేశారు.

వేడి ఆహారము, చల్లని నీరు ప్రయాణములో ఎవరికైనా దొరికితే, అంతకన్న సుఖమైన దేమున్నది?"

"సరిగా చెప్పావు. బర్మా-షెల్ హైవే సర్వీస్ స్టేషన్ వద్ద తిను బండారాలు, త్రాగుటకు చల్లని నీరు, అందించుటకు చాల మంచి ఏర్పాటు వుంది"

ట్రక్‌లను నడిపేవారి అవసరములను గమనించి నేషనల్ హైవే మీద బర్మా-షెల్ హైవే సర్వీస్ స్టేషన్‌లు నెలకొల్పబడినవి.

ఎరుపు మరియు తెలుపు త్రికోణము గుర్తుగల హైవే సర్వీస్ స్టేషనులవద్ద ఈ సదుపాయములు లభించును.

- పెద్ద ట్రక్‌లు సులభముగా పోవుటకు స్థలము.
- రాత్రి సమయమందు ఎక్కువగా దీపములు.
- పెద్ద ట్రక్‌లను ఆపుకొనుటకై విశాలమైన స్థలము.
- ముఖము, చేతులు కడుగుకొనుటకు, విశ్రాంతికి, గదుల ఏర్పాటు.
- తినుటకు, త్రాగుటకు, సదుపాయములు.
- త్రాగుటకు చల్లని నీరు.
- మోటారులను కడుగుటకు, పరీక్షించుటకు సదుపాయములు.
- ట్యూబులు మార్చుచేయుటకు, టైర్‌లలో గాలిని నింపుకొనుటకు సదుపాయములు.
- కావలసిన యెడల అదనపు టైర్‌లు, బాటరీలు, ఇతర సామానులు దొరుకును.
- రేడియేటరుకు నీరు.

కొన్ని హైవే సర్వీస్ స్టేషన్‌లవద్ద మాత్రమే ఈ క్రింది అదనపు సదుపాయములుగలవు.

- చిన్న, పెద్ద పనులు, అనగా, బ్రేకులు, సస్పెన్షన్ సిస్టమ్, స్టీరింగ్ మెకానిజమ్ మొదలైనవి పరిచేయుటకు—మెకానిక్ వుండును.
- టైర్ వల్కనైజింగ్ సదుపాయములు.
- ఇంతే కాక టెలిఫోన్.

ఇంకేమైన వివరములకు ఏ హైవే సర్వీస్ స్టేషన్‌వద్దనైనా అడగండి.

BURMAH-SHELL

HIGHWAY SERVICE

బర్మా-షెల్ హైవే సర్వీస్ యొక్క చిహ్నము

BHY 33 TELG

సెలవు

17-వ తేదీ మంగళవారం మహాళయ అమావాస్య అయి నందున మా కార్యాలయము నకు సెలవు. 18-వ తేదీగల పత్రిక వెలువడదు.

-మేనేజరు.]

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ అమావాస్య

1963 సంవత్సరం సెప్టెంబరు 17 మంగళవారం

మం॥ అమావాస్య రా 2-21; పూ.ఫ. పా॥ 6-14; వర్జ్యం రా॥ 1-59 ల 3-42 కు.

అశ్వయుజమాసం

శు॥ పాడ్యమి సెప్టెంబరు 18 బుధవారం

బు॥ పాడ్యమి రా॥ 8-39; ఉ. ఫ. రా॥ 8-0; వర్జ్యం లే॥ 5-10 ల

ఆంధ్రపత్రిక

ఒర్రులెయివి యెయిరించిన
పటినర యుత్రియువు: తవ మునంబునకగు: దా
వొరులకు నవి పేరుకునిన్
పరాయణుము: పరిమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ అమావాస్య మంగళవారం

మలయాసియా

మలయా, సింగపూర్, ఉత్తరబోర్నియో, సారవాక్‌ల కలయికతో మలయాసియా పేరిట ఒక కొత్తరాజ్యం అవతరించడం ప్రపంచచరిత్రలో, ముఖ్యంగా ఆసియాఖండానికి సంబంధించిన చరిత్రలో అత్యంత ప్రధానమైన సంఘటనల్లో ఒకటి. నాలుగు రాజ్యాలలో నివసిస్తూ అనేకజాతులకు చెందిన కోటిమంది ప్రజలు, ఎవరి బలవంతమూ లేకుండా, స్వేచ్ఛగా ఒకేఒక రాజ్యవ్యవస్థ క్రిందకు రావడం అపూర్వం. ఈ మలయాసియా సమాఖ్యలో బ్రూనికూడా చేరవలసిందేకాని, ఆఖరు తరుణంలో సుల్తాన్ హోదా గురించి వచ్చిన పేచీ ఫలితంగా చేరలేదు. ఉత్తరోత్తరా బ్రూని కూడా చేరగలదనేఆశిస్తున్నారు.

ప్రధానమైన రెండు లక్ష్యాలతో మలయాసియా అవతరించింది. (1) మలయా, సింగపూర్, సారవాక్, ఉత్తరబోర్నియోలు చిన్నవే అయినా, నైసర్గికంగానూ, సైనికతంత్రం దృష్ట్యానూ, అతి కీలకమైన స్థానంలోఉన్న ప్రాంతాలు చిరకాలం బ్రిటిష్ పాలనత్వంలోపడి మగ్గిన దేశాలసంచేత, మళ్లీ అటువంటి వారతంత్రత్వానికి లోనుగాకుండా నరుష్టిగా తమ స్వాంతంత్ర్యాన్ని, స్వేచ్ఛాజీవనపథానాన్ని సంరక్షించుకోవాలని ఆకాంక్ష వీటిలో పెరిగింది. ఆసియాలోకెల్లా పెద్దదేశమైన చైనా కమ్యూనిస్టుల ఆధిపత్యంలోకి వచ్చినతర్వాత, యావత్తు ఆసియాను పాదాక్రాంతం చేసుకొనడమే తమ లక్ష్యమన్న ధోరణిలో వ్యవహరిస్తుండడం చూచినతర్వాత, తమ నాలుగురాజ్యాలు కలసి సమాఖ్యగా ఏర్పడితేగాని మోక్షం లేదని గ్రహించాయి. పైగా ఈ నాలుగు ప్రాంతాలలోనూ చైనా జనాభాయే ఎక్కువ. మలయా జనాభా 34 లక్షలలోనూ 25 లక్షలమంది, సింగపూర్ జనాభా 12½ లక్షలలోనూ 2½ లక్షలుమంది, సారవాక్ జనాభా 7½ లక్షలలోనూ 229 వేలమంది చైనీయులు. చైనీయుల జనాభా అల్ప సంఖ్యాకం చేయాలన్నా, రాజ్యవ్యవస్థలో వారి ప్రాబల్యాన్ని తగ్గించాలన్నా, ఈ నాలుగు ప్రాంతాలు ఏకమవడం ఒక్కటే మార్గం. మలయాసియా ఏర్పాటులో రెండవ లక్ష్యం సమష్టి శేయస్సు సమాఖ్యలో చేసిన ఈ నాలుగు ప్రాంతాలలో టిన్, రబ్బరు, చమురు, కలప మొదలైన సమాజసంపద విస్తారంగా ఉన్న ప్రాంతాలు. దేనికది విడిగా కాకుండా సమాఖ్యగా ఏర్పడి సమష్టిగా కృషి చేసినప్పుడు, సమాజ సంపదలు సద్వినియోగమై శీఘ్ర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

మొట్టమొదటగా 'మలయాసియా' సమాఖ్యను ఊహించినది మలయాప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహ్మాన్. 1961 మే 27న సింగపూర్‌లోని విదేశీ పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, 'మలయా తనంత తాను ఒంటరిగా నిల్వలేదు; బ్రిటన్‌తో ఏదోవిధంగా సమాధానికివచ్చి, సారవాక్, బోర్నియో, బ్రూనిలను ఆర్థికంగా రాజకీయంగా ఏకం చేయాలని అనుకుంటున్నాను. ఎప్పటికి సాధ్యమో చెప్పలేను,' అన్నారు. సరిగా 2 సంవత్సరాల మూడు నెలలకు అది సాధ్యమైంది. బ్రిటన్ మొదట్లో మలయాసియా సమాఖ్యకు అంత సుముఖంగా లేకపోయినా ఉత్తరోత్తరా ఇటువంటి ఏర్పాటువల్ల తనకుకూడా లాభం ఉన్నదని గ్రహించింది. తర్వాత 'మలయాసియా' పరిశీలనకు కోబాల్డ్ కమిషన్‌ను నియమించడం, 1962 ఆగస్టు 1న బ్రిటన్ మలయా ప్రభుత్వాలు, మలయాసియా 63 ఆగస్టు 31న అవతరించాలని సూత్రప్రాయంగా అంగీకరించడం, 1963 జూలై 9న ఉభయదేశాల మధ్య లాంఛనంగా ఒప్పందం కుదరడం జరిగాయి. ఈ లోగా 1962 సెప్టెంబర్‌లో సింగపూర్‌లో జనవాక్యసేకరణ కూడా పూర్తి అయింది.

ఇలా అంతా సవ్యంగా సాగిపోయినప్పటికీ, మధ్యలో ఫిలిప్పీన్, ఇండొనేషియాల అభ్యంతరంవల్ల లేనిపోనిచిక్కులు వచ్చిపడ్డాయి. అగస్టు 31న అవతరించాల్సిన మలయాసియా సెప్టెంబరు 16 కు వాయిదా పడటానికి ఈ చిక్కులే కారణం. రెండుసార్లు మలయా, ఇండొనేషియా, ఫిలిప్పీన్ అధినేతలు మనిలాలో సమావేశమై బోర్నియో, సారవాక్‌లలో ప్రజాభిప్రాయాన్ని సేకరించే బాధ్యత ఐక్యరాజ్యసమితికి అప్పగించారు. కాని తీరా సమితిబృందం పరిశీలన జరిపి అక్కడి ప్రజాభిప్రాయం మలయాసియాకు అనుకూలంగా ఉన్నదని తీర్పు ఇచ్చేసరికి, ప్రజాభిప్రాయ సేకరణ పద్ధతులు తమకు నచ్చలేదని, మలయాసియాను గుర్తించేది లేదని, ఇండొనేషియా, ఫిలిప్పీన్‌లు మళ్ళీ కొత్తపేచీ పెట్టాయి. ఈ సమస్యను సమితికి తీసుకొనిపెడితానన్నకూడా ఇండొనేషియా బెదిరిస్తోంది.

ఇలా అడుగడుగునా ఆటంకాలు కల్పించడంవల్ల, అల్లర్లు రేపడంవల్ల ఇండొనేషియా, ఫిలిప్పీన్‌లు ఇక సాధించగలిగిందేమీ లేదు. ఉత్తర బోర్నియా, సారవాక్‌లపై తమ దురాశను, మలయాసియా పట్ల శత్రుభావాన్ని బట్టబయలు చేసుకోడంమాత్రమే అవుతుంది.

నిర్బంధ డిపాజిట్ పథకం ఆచరణ

మూడువర్గాలవారికి వర్తింపచేయకుండా నిలిపివుంచాలని ప్రభుత్వం ఆలోచన

రాష్ట్రాల జవాబులు అందినమీదట తుది నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:

భూమిశిస్తు చెల్లించేవారికి, అమ్మకపుపన్ను శాఖలో నమోదైన వర్తకులకు, పట్నప్రాంతాల్లో ఆస్తులు ఉన్నవారికి నిర్బంధ డిపాజిట్ పథకాన్ని అమలుజరుపకుండా కొంతకాలం పాటు నిలిపిఉంచాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ నిర్ణయాన్ని గురించి శ్రీ టి. టి. కృష్ణమాచారి, రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖలువ్రాసి ఉన్నారని, ఆ మూడు వర్గాల వారి విషయాలోనూ తాను ఎలాంటి నిర్ణయం చేసుకునేది వారి సమాధానాలు అందిన తరువాత తెలియబరుస్తానని సూచిస్తూ, అర్థికమంత్రి ముఖ్యమంత్రులకు వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఈ మూడు వర్గాలవారికి నిర్బంధ డిపాజిట్ పథకాన్ని వర్తింప జేయటంవల్ల ప్రారంభంలో తెలుపుతూ కొందరు ముఖ్యమంత్రులు, వెనుకటి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయికి యింకకముందు వ్రాసి ఉన్నారు.

పార్లమెంటు ఆమోదించిన ఒక ప్రత్యేక శాసనం ద్వారా నిర్బంధ డిపాజిట్ పథకం అమలు జరుపబడ్డది.

ఈ మూడు వర్గాలవారికి ఈ పథకాన్ని కొంతకాలం మార్పుచేసి అమలు జరుపటం కాని లేక పూర్తిగా ఎత్తివేయటంగాని, చేయాలన్నా, సవ్రత్యాదయవర్గాలవారికి, ఆదాయపు పన్ను చెల్లించే వారికి కొంత సడుపాయం చేయాలన్నా పార్లమెంటు శాసనాన్ని సవరించవలసి ఉంటుంది.

పార్లమెంటు సమావేశం వాయిదాపడ్డ తరువాత, యీవిధంగా కొంత సడుపాయం చేయాలని నిర్ణయించటం జరిగినప్పుడు, ఈ మార్పులను తక్షణం అమలు జరపటానికి ఆర్డినెన్సు జారీచేయబడుతుంది. ఈ విషయంలో కొంత సడుపాయం చూపించబడుతుందనీ, పార్లమెంటు సమావేశం వాయిదా పడ్డ తరువాత యీ విషయమై నిర్ణయం జరుగుతుందనే యిక్కడి అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

ఈ ఆర్డినెన్సును క్రమబద్ధం చేయటానికి యీసారి పార్లమెంటు సమావేశంలో బిల్లు తీసుకురాబడుతుంది.

నిర్బంధ డిపాజిట్ పథకానికి వ్యతిరేకంగా చిన్న వర్తకులను పరిరక్షించ తుదినిర్ణయం చేయటానికి, భారత ప్రభుత్వం మరికొంత వ్యవధి తీసుకుంటుందని గూడా తెలుస్తున్నది.

సెప్టెంబర్ 21 న పార్లమెంటు సమావేశం వాయిదా పడేలోగా, అర్థికమంత్రి యీ పథకంలో చేయగల మార్పులపై పార్లమెంటులో ఎట్టి ప్రకటన చేయరనిగూడా తెలియవచ్చింది.

ఈ విషయమై కొంత సమాచారం తెలియవలసినదిగా ప్రతిపక్షసభ్యులు పట్టుపట్టినట్లు తెలుస్తోంది. సమస్త విజ్ఞాపనలను పరిశీలిస్తున్నామని చెప్పటం మినహా, ప్రభుత్వ ఉద్దేశ్యం విషయం ఉప్పూరీ అర్థికమంత్రి సూచిస్తారనటానికి ఆస్కారం కనిపించటం లేదు.

ఎన్. ఇ. రైల్వే ఇంజనీరు బర్తరఫ్

అన్యాయంగా ఆస్తి సంపాయించినందుకు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: ఎన్. ఇ. రైల్వే పరిధిలో ఇంజనీరుగా డిపార్ట్‌మెంటల్ విచారణ అనంతరం ఉద్యోగంలోంచి తొలగించారు.

స్పెషల్ పోలీసు వ్యవస్థ కలకత్తా విభాగంవారు సేకరించిన లోపాలు ఆధారంగా ఈ విచారణ కొనసాగింది.

స్పెషల్ పోలీసుశాఖ పరిశోధన ఫలితంగా ఈ ఇంజనీరు లక్ష రూపాయల పైచిలుకు లంచాన్ని సంపాయించినట్లు, అది అయన జీతానికి కార్యనవన్నమైన ఆదాయానికి మిగుల్చుకోగల్గిన దానికన్నా అధికంగా వున్నట్లు తేలింది.

అలాగే ఈ ఇంజనీరు ప్రభుత్వం అనుమతి పొందకుండా కొన్ని లక్షలను సంపాయించారు. తన ఆస్తి వివరాలను తన శాఖకు నివేదించలేదని తెలియలేదు.

రంగుజాతి ప్రజపై లాఠీచార్జి

దక్షిణాఫ్రికా పోలీసుల చర్య

కేపిటౌన్, సెప్టెంబరు 14: ఇద్దరు పరిపాలకులు అరెస్టుచేసి తీసుకువెళ్తున్న ఆఫ్రికన్‌ను విడిపించటానికి ఆ ఇద్దటులతో తరలిన 200 మంది రంగుజాతివారిపై పోలీసులు నేడు లాఠీఛార్జీ జరిపారు.

పోలీసులు రెండుసార్లు కాల్పులు జరిపారు. చేతిని చుట్టుముట్టిన గుంపును భయపెట్టటానికి ఒకసారి ఆకాశంలోకి కాల్చారు. రెండవసారి లక్ష్యంచేసి పోలీసులు ఆఫ్రికన్‌పై గురిపెట్టి కాల్చారు. కాని అతడు దెబ్బలు తగుంకుండా తప్పించుకుని పారిపోయాడు. గుంపు పోలీసులపై వత్తిడిన్నగురిసి నిలిచింది. గుంపులో చాలామంది మీద జరిపారు. ఈ సంఘర్షణలో వారికి తీవ్రమైన గాయాలేవీ తగలలేదు. పోలీసులు ఆఫ్రికన్‌ను హింసిస్తున్నందున వారిపై దాడి చేసినట్లు గుంపులో కొందరు చెప్పారు ఆఫ్రికన్ దొంగలని పోలీసులు తెల్పారు

పి ఎస్.పి. కార్యవర్గ సమావేశం

మాస్కో, సెప్టెంబర్ 15: దేశంలోని ప్రస్తుత పరిస్థితి, రాజకీయ పరిస్థితులను చర్చించి భవిష్యత్ కార్యక్రమమును నిర్ణయించే నిమిత్తము ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గము సెప్టెంబరు 25 న సమావేశము గానున్నది.

ప్రజాశాసక సంఘం ఉపాధ్యక్షులుగానున్నారు పార్టీ మాజీ లభ్యపడు అశోక్ మెహతా పార్టీలో సభ్యులుగా వుండవచ్చునా లేక రాజీనామా ఇవ్వాలా అనే విషయం కార్యవర్గము చర్చించాలంటారు. మరొక ప్రముఖ విషయంగావుంది.

నెల్లూరు కోయంబత్తూరు చేరి శ్రీయుత్ కోయిమ్ బదు ప్రదాకా సంఘంలో చేసిన చిట్టు శ్రీ అశోక్ మెహతా పార్టీ సభ్యులు కొందరు చెప్పినట్లు తెలుస్తున్నది. ఉద్యోగము స్వీకరించి ప్రజాసమస్యలు పార్టీ సిద్ధాంతాలు కార్యక్రమాలు ఉద్యమాలు చేయటమే వుండగలదని తెలుస్తుంది.

పార్టీనుండి రాజీనామా చేయకుండానే శ్రీ మెహతా ఉద్యోగము స్వీకరించినట్లు జాతీయ కార్యవర్గము అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. పార్టీనుండి రాజీనామా ఇవ్వకుండానే కాంగ్రెస్‌వాదులు ప్రజాశాసక సంఘం సభ్యులుగా వుంటున్నట్లు పి. ఎస్. పి. సభ్యుడు పార్టీకి రాజీనామా ఇవ్వకుండా ఆ సంఘంలో ఉండటం ఏమని అడుగుతున్నారు.

బరౌనీ సమీపంలో బస్సు దోపిడీ

డ్రైవరుకు కండక్టరుకు దెబ్బలు: పోలీసు దర్యాప్తు

బరౌని, సెప్టెంబరు 15: రాంచి—బరౌని పట్టణాలమధ్య నడుస్తున్న ఒక ప్రభుత్వపు రవాణా బస్సుపై దాడిచేసి 20 మంది బందిపోట్లు, ఆ బస్సు కండక్టరును, ప్రయాణీకులను దోచుకున్నారు.

తుపాకులతో బెదిరించి ఈ బందిపోట్లు కండక్టరుబగ్గరవున్న రు 300లును, ప్రయాణీకుల నగలను, డబ్బు, చేతిగడియారాలను దొంగిలించారు.

ఈ దొంగతనం గతరాత్రి రాంచి—బరౌని మార్గంలో లిరేరత్—బసౌరి గ్రామాలమధ్య జరిగింది.

ఈ బందిపోట్లు బస్సుడ్రైవరును, కండక్టరును బాదారు. ఇద్దరిని అస్పృహలో చేసినట్లు తెలిపినట్లు.

పెట్టాలచేత వర్తమానాన్నిబట్టి ఈ బందిపోట్లు గోర్ఖుకు అడ్డంగా ట్రక్కును బదర్చి నట్టి, బస్సును ఆటకాయించారని, ఆ ట్రక్కుగూడా వారు [illegible] నుండి దోచుకొని పారిపోయారని తెలుస్తున్నది.

పోలీసులు [illegible] ఈ దోపిడీ జరిగిన ప్రదేశం కి 1 [illegible] దూరంలో వుంది.

పెకింగ్ యాత్రికులతో సంబంధం తగదు

అస్సాం పి. సి. సి. కి ఎ. ఐ. సి. సి. ఆదేశం

గౌహతి, సెప్టెంబర్ 14: ఢిల్లీ—పెకింగ్ మైత్రి యాత్రికులతో లాంఛన ప్రాయంగా ఎట్టి సంబంధం పెట్టుకోరాదంటూ అఖిలభారత కాంగ్రెసు సంఘం, అస్సాంప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి, రాష్ట్రంలోని ఇతర కాంగ్రెసు సంస్థలకు సూచించినట్లు నేడు ఇక్కడ తెలియవచ్చింది.

అయితే ఆ యాత్రికులకు కాంగ్రెసు సభ్యులు మనుష్యమైత్రే తత్వక్తిగలంగా ఉచిత భోజన, వసతి సదుపాయాలు, తదితర సౌకర్యాలు కల్పించవచ్చునని అఖిలభారత కాంగ్రెసు సంఘం తెలియజేసింది.

శ్రీ శంకర్‌రావుదేవ్ నాయకత్వాన ఢిల్లీ—పెకింగ్‌మైత్రి యాత్రికులు ఆగస్టు 4 వ తేదీన ఈ రాష్ట్రంలో ప్రవేశించారు. ఇప్పుడు నౌగాంగ్‌మార్గంలో ఉన్నారు.

ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి ఈ యాత్రికులకు ఇంతవరకూ చైనాభూభాగంలో ప్రవేశించే విషయమై పెకింగ్‌నుంచి ఏవిధమైన సమాధానం అందలేనట్లు తెలుస్తోంది.

లండన్‌లో నర్తకి బాలసరస్వతి నృత్యం

లండన్, సెప్టెంబరు 14: ఎడింబరో ఉత్సవంలో పాల్గొనటానికి బ్రిటన్ వచ్చిన భారతీయనర్తకి బాలసరస్వతి శుక్రవారం రాత్రి ఇచ్చిన భరతనాట్య ప్రదర్శన యిచ్చారు. వై. ఎం. సి. ఏ. భారత విద్యార్థుల సమాఖ్య ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

భారతీయులు విదేశీయులతో కూడిన అసంఖ్యాకులు ఈ ప్రదర్శనాన్ని రిపీటు చేశారు. వారి ప్రదర్శనను విశేషంగా మెచ్చుకున్నారు. ఆమె ప్రదర్శించిన పాటలో ఉత్తమమైనవి లేడిపిల్లల 'కృష్ణ బిజేయ్ దార్'.

ప్రారంభంలో ఫ్లూట్ వాయిద్యగాడు, మద్రాసు విశ్వవిద్యాలయంలోని సంగీత శాఖాధిపతి శ్రీ టి. విశ్వనాథన్ 'రామా నీవెద' అనే త్యాగరాజకృతిని వాయించారు శ్రీ ఎల్. ఎస్. గోపాలకృష్ణన్ ఫిడేలు, తంజావూర్ మూర్తి మృదంగం, అలంగుడి రామచంద్రన్ ఘటం వాయించారు.

తొలుత సమాఖ్య కార్యదర్శి డా॥ ఎస్. డి. మర్రెపెరుమన్ శ్రీమతి బాలసరస్వతిని పరిచయంచారు. ఆమెకు పుష్పగుచ్ఛాన్ని సమర్పించారు. స్వతంత్రప్రదర్శన కాంచి సందుకు కృతజ్ఞతలు తెల్పారు.

మేయర్, నీగ్రోలమధ్య 3 నెలల ఒప్పందం

అల్లర్లను నిలుపుదలచేసే నిమిత్తం

హైపాయింట్, ఉత్తర కరోలినా, సెప్టెంబరు 14: జాతివివక్షత వ్యతిరేక అల్లర్లను అరికట్టటానికి మేయర్ ఫ్రాయిడ్ మెహన్, నీగ్రో నాయకుల నిన్నటిరాత్రి మూడు నెలల ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇటీవలి వారాల్లో ఈ పట్టణంలో ఇటువంటి అల్లర్లు నిరవధికంగా జరిగాయి.

ఈ ఒప్పందంలోని షరతులు ప్రకారం పట్టణం పరిస్థితి విషయంగా ఉద్రేక నిర్లక్ష్య వ్యక్తి కొనసాగి ఒకేవిధంగా జారీ చేయబడలేదు. కనీసం డిశంబరు 6 వ తేదీవరకు జాతివివక్షతను వ్యతిరేకించే ప్రదర్శనలు జరగవు.

బుధవారం రాత్రి నీగ్రో దర్శకులపై రాళ్ళు, టొమాటోలు విసురుతున్న సంఘటనలు జరిగినట్టు తెలుస్తున్నది.

మలేసియా అవతరణ

భారత్‌పై చైనా దాడితో ఆగ్నేయాసియా పరిస్థితి మారిందని శ్రీ తుంకు రహమాన్ వివరణ

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల శుభాకాంక్షలు

కౌలాలంపూరు, సెప్టెంబర్ 16: మలయా, సింగపూరు, సారవాక్, ఉత్తర బోర్నియోలతో 'మలయాసియా' సమాఖ్య అవతరించినట్లు మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహిమాన్ గత అర్ధరాత్రి దాటగానే ప్రకటించారు. చాలా కాలంగా అంతా ఎదురుచూస్తున్న నూతన రాజ్యం ఏర్పడిందని వెల్లడించారు.

ఈ సమాఖ్య అవతరణతో బ్రిటిష్ సామ్రాజ్యవ్యవస్థ నుంచి మలయాసియా చైనా కోస్తాలో గల వర్తక్ కాంగ్ కాంగ్' కు వలిమలసుయింది. దీని రక్షణభారం కూడా బ్రిటన్‌దే. సింగపూరులోని నావికేంద్రం, నౌకా స్థావరం, బ్రిటన్ ఆధీనంలోనే వుంటాయి. సమాఖ్యకు మొదటి ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహిమాన్. ఈ ఉదయం విడుదల చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

"సుమారు కోటిమంది ప్రజలు—వివిధ జాతులకు చెందినవారు—ఇప్పటి తమే ఇలా కలిసిపోయారు. ఈ సమాఖ్య ఏర్పడిన తీరు వారికి గర్వకారణం. స్నేహపూర్వక వాదప్రతివాదాలతో, రాజీచేసుకుని కలిశారు. వారి ఉత్సాహం, ఆసక్తి గమనించదగినవి. సమాఖ్య ఏర్పాటు చర్చలలో మొదటి 18 వేలు బాగానే జరిగాయి. కాని 1962 మధ్యలోపరిస్థితి అకస్మాత్తుగా మారింది. కమ్యూనిస్టు చైనా అక్రమంగా భారత్‌పై దురాక్రమణ గావించింది. నేను ప్రజాస్వామ్యం రక్షణకై భారత్‌కు అండగా, చైనాను ఖండించాను. ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టులంతా మలయాసియాను వ్యతిరేకించడంద్వారా ఎదురు దెబ్బ తియ్యదలివారు. సమాఖ్యను అడ్డుకోవడానికి ఎన్నో చిక్కులు కల్పించజూశారు. బ్రూనీ కల్లోలం, ఉత్తర బోర్నియోపై ఫిలిప్పీన్స్ కోరిక, ఇండొనేషియా పైశాచిక నన్నాహంవంటి అడ్డంకులుకూడా వచ్చాయి. ఆ రెండుదేశాల నాయకులతో చర్చలు ఫలితంగా ఉద్రిక్తత తగ్గింది. మన ఆదర్శాలకు, భావాలకు అనుగుణమైనది మలయాసియా. మలయాపాలనే ఈ నూతనరాజ్యం కూడా అభివృద్ధిపథాన వినయవంతంగా పురోగమించగలదు. ఐక్యతకూ, సహనానికి, ఒక నిదర్శనంగా నిజమయిన ప్రజాస్వామ్యంగా వర్ధిల్లగలదు."

"మలయాసియాకు బయటనుంచి ప్రమాదం ఏర్పడితే, ప్రభుత్వం అవసరమనిపించినప్పుడే బ్రిటన్ సహాయాన్ని అర్థిస్తుంది."

సమాఖ్యలో చైనీయులదే పెద్దసంఖ్య—43 లక్షలు. తరువాత మలయన్లు, భారతీయులు, ఎస్కిమోలు. ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. పాశ్చాత్యులతో సన్నిహితమయిన ఆర్థిక—సైనిక బృందాలు కలిగివుంటున్నది. బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకు సైన్యాలు, సామానులు, యుద్ధనౌకలు వుంటాయి. బోర్నియోలోగల బ్రిటిష్ సైనికులసంఖ్య 6 వేలు. వేరు భారీఎత్తున పోలీసు, సైనిక, నిమ్నస్థాయి ప్రజల ఊరేగింపులు—నేడూరేపు జరుగుతాయి.

భారత రాష్ట్రపతి, ప్రధాని సందేశాలు

నూతన సమాఖ్యను అభినందిస్తూ రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ మలయాసియా ప్రధానికి సందేశాలు పంపారు. మలయాసియా ప్రజల క్షేమాన్ని, పురోభివృద్ధిని, కాంక్షించారు. స్వాతంత్ర్యం పొంది మలయాసియాలో చేరిన సింగపూరు ప్రజలను అభినందిస్తూ ఎలిజిబెత్‌రాణి ఒక సందేశం పంపింది.

వారం రోజులపాటు దేశమంతటా ఉత్సవాలు జరిపే కార్యక్రమం ప్రారంభమైనది.

ఫిలిప్పీన్స్ గురించిదు

మనీలా, సెప్టెంబరు 15: నూతన మలేసియా సమాఖ్యను గుర్తించే లేదని తెల్పుతూ, విదేశాలలోని ఫిలిప్పీన్స్ దౌత్యసిబ్బంది ఎవ్వరూ మలేసియా ప్రారంభోత్సవాలకు హాజరుకారాదని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు శ్రీ డియోస్ డడ్ మెకనార్ నేడు ఉత్తర్వు జారీచేశారు.

"నూతన మలేసియా సమాఖ్యతో ఫిలిప్పీన్స్ దౌత్యసంబంధాలు పెట్టుకోదని స్పష్టం చెయ్యడమే అధ్యక్షుని నిర్ణయం సారాంశం"ని విదేశాంగశాఖ తాత్కాలిక కార్యదర్శి శ్రీ లిబ్రా డాకోకో పత్రికా విలేకరులకు తెల్పారు.

నూతన మలేసియా సమాఖ్యను ఆస్ట్రేలియా బలపరుస్తుందని కూడా ఆయన చెప్పారు.

సమితిబృందం నివేదికపై విమర్శ

జకార్తా, సెప్టెంబర్ 15: సమితి పరిశీలక బృందం, ఉత్తరాఖండ్‌కు సమర్పించిన నివేదిక "వాస్తవానికి విరుద్ధమైనది" అని ఉత్తరకలి మంటాన్ ఏకాంగ రాజ్యాంగ ఉద్యమ ప్రతినిధి శ్రీ అహ్మద్ ఫదిల్లా నేడు ఇక్కడ యువజన సమావేశంలో అన్నారు.

మలేసియాకు అనుకూలంగా ఓటు చేయవలసిందని ఉత్తరకలి మంటాన్ (ఉత్తర బోర్నియో) ప్రజలను బ్రిటిష్‌వారు బెదరింపారనీ, "ఆ సమాఖ్యను పర్యవసానంచేసే వరకూ ప్రధాని శ్రీ అబ్దుల్ రహమాన్ క్రింద మా స్వాతంత్ర్య పోరాటం కొనసాగుతూనే ఉంటుంది"నీ అయన తెల్పారు.

ఇండొనేసియా రాయబారికి పిలుపు

కౌలాలంపూర్, సెప్టెంబర్ 15: మలయాలోని తన రాయబారి లెఫ్టినెంట్ జనరల్ జి. పి. హెచ్. జటికుసుమోను స్వదేశానికి తిరిగిరావలసిందిగా ఇండొనేసియా ప్రభుత్వము నేడు ఆదేశించింది.

అయన సమాచారంలో బయలుదేరివెళ్లేముందు విలేకరులతో మాట్లాడటానికి నిరాకరించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 13: ఆంధ్రప్రదేశ్‌లోవుంటూ స్వర్ణ నియంత్రణ నిబంధనలవల్ల దెబ్బతిని పునరావాస అవసరము ఏర్పడిన స్వర్ణకారులను వెంటనే మరోపేర్లమీద జిల్లా ఉద్యోగ సాధికారి-ద్రాంలో నమోదు చేయించుకోవలసిందని కోరుతూ ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది. అందుకు అక్టోబరు 15 వరకు గడువు ఇచ్చారు.

వ్యవహారాన్ని పరిశీలించి వెనుకటి స్థితిగతులు నిల్పుకోవాలనీ అయన సూచించారు.

కౌలాలంపూర్‌కు లక్ష్మీమీనన్ ప్రయాణం

సింగపూర్, సెప్టెంబరు 15: మలయా ప్రభుత్వ ఆహ్వానంపై మలేసియా సమాఖ్య ఉత్సవాలలో పాల్గొనేందుకు కౌలాలంపూర్ వెడుతూ భారత విదేశీవ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు ఇక్కడకు వచ్చారు.

ఆమె కొద్దిసేపు ఇక్కడ ఉండి కౌలాలంపూర్‌కు బయలుదేరి వెడతారు. 19వ తేదీన ఇక్కడకు తిరిగివచ్చి, ఆ మర్నాడు ఢిల్లీ వెడతారు.

ఆస్ట్రేలియా ప్రధాని వ్యాఖ్య

కాన్‌బెర్రా, సెప్టెంబర్ 15: మలేసియా విషయమై సమితిబృందం జరిపిన దర్యాప్తు మూలంగా సందేహాలన్నీ సమసిపోయాయని ఆస్ట్రేలియా ప్రధాని సర్ రాబర్ట్ మెంజీస్ నేడు వ్యాఖ్యానించారు.

నూతన మలేసియా సమాఖ్యను ఆస్ట్రేలియా బలపరుస్తుందని కూడా ఆయన చెప్పారు.

సమితిబృందం నివేదికపై విమర్శ

జకార్తా, సెప్టెంబర్ 15: సమితి పరిశీలక బృందం, ఉత్తరాఖండ్‌కు సమర్పించిన నివేదిక "వాస్తవానికి విరుద్ధమైనది" అని ఉత్తరకలి మంటాన్ ఏకాంగ రాజ్యాంగ ఉద్యమ ప్రతినిధి శ్రీ అహ్మద్ ఫదిల్లా నేడు ఇక్కడ యువజన సమావేశంలో అన్నారు.

మలేసియాకు అనుకూలంగా ఓటు చేయవలసిందని ఉత్తరకలి మంటాన్ (ఉత్తర బోర్నియో) ప్రజలను బ్రిటిష్‌వారు బెదరింపారనీ, "ఆ సమాఖ్యను పర్యవసానంచేసే వరకూ ప్రధాని శ్రీ అబ్దుల్ రహమాన్ క్రింద మా స్వాతంత్ర్య పోరాటం కొనసాగుతూనే ఉంటుంది"నీ అయన తెల్పారు.

ఇండొనేసియా రాయబారికి పిలుపు

కౌలాలంపూర్, సెప్టెంబర్ 15: మలయాలోని తన రాయబారి లెఫ్టినెంట్ జనరల్ జి. పి. హెచ్. జటికుసుమోను స్వదేశానికి తిరిగిరావలసిందిగా ఇండొనేసియా ప్రభుత్వము నేడు ఆదేశించింది.

అయన సమాచారంలో బయలుదేరివెళ్లేముందు విలేకరులతో మాట్లాడటానికి నిరాకరించారు.

"ప్రావ్దా" ఆగ్రహం

తమ ఆధిపత్యం నిల్పుకునేందుకు "బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నూతనసృష్టి" అని అభివర్ణన

మాస్కో, సెప్టెంబర్ 16: మలేసియా సమాఖ్య బ్రిటిష్ సామ్రాజ్యవాదం "సృష్టించిన నూతన వలస"అని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" విమర్శించింది.

జకార్తాలోని "ప్రావ్దా" విలేకరి పంపిన వార్తలో ఈ విధంగా ఉన్నది.

"ఈ సమాఖ్యలో మలయా, సింగపూర్‌లతోపాటు, బ్రిటిష్ పంపకతన ఉత్తర బోర్నియో సారవాక్‌లు కూడా చేరుతున్నాయి. వారిలో స్వాతంత్ర్యోద్యమం దిన దిన ప్రవర్ధమానం అవుతున్నందువల్ల లండన్‌లోని ఉన్నత శ్రేణి జాతీయులు తమ ఆధిపత్యం నిల్పుకునేందుకు నూతన విధానాలు అలవరించక తప్పలేదు. ఈ ప్రాంతంలో తమ ఆధిపత్యం దక్కించుకుని, జాతీయ సోషలిస్టుమార్గాన్ని స్తంభింపజేయడానికి, సైనికంగాను, ఆర్థికంగాను తమమీద ఆధారపడి ఉండే ఈ సమాఖ్య ఉపకరించగలదని లండన్ భావిస్తోంది." అని ఆ నివేదిక వ్యాఖ్యానించాడు.

లేఖలు

పట్టాదారు ప్యాస్‌పుస్తకాలు

అయ్యా!

ఈ నెల 3వ తేదీ ఆంధ్రపత్రికలో "పట్టాదారు ప్యాసు పుస్తకాలు" అను లేఖను చదివాను. అందు వారు సోదర కరణంలు కష్టనిష్ఠురములను మాత్రమే గ్రహించారు గానీ, అమాయక రైతుల కష్టనిష్ఠురములను గ్రహించినట్లు లేదు. లోగడ భూమిని అమ్మినప్పుడు తప్పు సర్వే నెంబరులో రైతుకు అంతగా పనియుండేదిగ

హిందీ వాడుకలో ఉన్న రాష్ట్రాల కర్తవ్యం

పత్రధాని వివరణ: దేశీయ, విదేశీయభాషల పదాలతో హిందీని పటిష్టం చెయ్యాలని సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: హిందీ భాష వాడుకలో ఉన్నరాష్ట్రాలు, ఆ భాషను అభివృద్ధిపరచి, కనీసం పరిపాలనా అవసరాల నిమిత్తం దాని ప్రయోగంలో ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పిలుపు నూరారు.

హిందీభాషను కేంద్రప్రభుత్వం బలవంతపెట్టుటలో మొదటిసారిగా ఒక పనిగా లక్షకూడా అదని పేర్కొనారు.

పార్లమెంటు సెంట్రల్ హాలులో సెప్టెంబరు 14 న హిందీ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి ఈ విధంగా పేర్కొనారు. కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్రాల ప్రతినిధులు, కేంద్ర పరిపాలనా యంత్రాంగపు ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగం కొనసాగిస్తూ హిందీభాష ఎప్పుడో ప్రజలకు చేరువై తెందులోనున్నదని, "దాని పరిస్థితి పేద నలిసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇతర భారతీయ భాషలలోని పదాలను, ఇతరభాషలలోని పదాలను ఎందులో చేరుకోవాలి" అని వారు సూచించారు.

శాస్త్రజ్ఞానాభివృద్ధిలో, ఈ నాడు ప్రపంచంలో సంకేతంతో కూడిన ఒకరకపు భాష రూపొందుతోందని శ్రీ నెహ్రూ అన్నారు. "ఈ మాటలు మనం ఎలాటి పదాలు. అభివృద్ధి మార్గపు జీవనంలో నూతన భావాల ప్రభావం ఎంతైనా ఉంటుంది. ఈ దేశం వెనుకబడి పోలేదు" అని వారు చెప్పారు.

"మన దేశపు భాషలు ఎలా ఎలా వృద్ధికి పాటుపడుతూ, వివాదాలకు తావు ఇవ్వరాదు"పై, "ఉర్దూ, హిందీ భాషలను మరింత సన్నిహిత పరిచయం"పై కూడా ప్రధాన మంత్రి సూచించారు.

మన పిల్లలకు ఒకటికంటే ఎక్కువ భాషలు బోధించటం అవసరమనీ, అయితే విద్యాబోధన మాతృభాషలోనే జరగాలనీ శ్రీ నెహ్రూ వివరించారు.

శ్రీ మొరార్జీదేశాయ్ ఉద్యానాన్ని ప్రారంభిస్తూ, ఇంగ్లీషుభాషపట్ల మనకు శత్రుత్వం లేదనీ, అయితే ఏ దేశం ప్రభుత్వమైనా దేశభాషలో మాత్రమే వ్యవహరించ గలుగుతుందనీ తెల్పారు. హిందీభాషను వ్యతిరేకిస్తున్నవారిని ప్రేమతోనూ, సహనంతోనూ వశపరచుకోవలసి ఉంటుందన్నారు.

దేశీయాంధ్రమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రసంగిస్తూ, హిందీభాషేతరులు హిందీభాషను నేర్చుకునేందుకు ఇతోధికంగా నడుపాయాలు కల్పించాలని సూచించారు.

ఉత్సవసభకు అధ్యక్షత వహించిన శ్రీ హరేకృష్ణ మహతాబ్ మాట్లాడుతూ, హిందీ భాషేతరులను ప్రోత్సహించి, వారిచేత హిందీలో పుస్తకాలు వ్రాయించాలన్నారు.

శ్రీయుతులు హీరేన్ ముఖర్జీ, గురుముఖ్ సింగ్ ముసఫిర్, ప్రకాశ్‌వీర్ శాస్త్రి మొదలైనవారుకూడా ప్రసంగించారు.

బొంబాయిలో కార్యక్రమాలు

బొంబాయి, సెప్టెంబర్ 14: హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు ఈ నగరంలోని వివిధ ప్రాంతాలలోనూ, శివార్లలోనూ పదస్మృతులు, కవి సమ్మేళనాలు, ఉపన్యాసాలు ఏర్పాటయ్యాయి.

రాష్ట్రభాషా ప్రచారసభ ఆధ్వర్యాన జరిగిన ఉత్సవం పిటన్నిటిలోనూ ముఖ్యమైనది.

ప్రధాన అహూతుగావచ్చిన రాష్ట్ర విద్యుచ్ఛక్తి నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ ప్రసంగిస్తూ దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన హిందీభాషను ప్రచారం చేయవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. హిందీభాష మాట్లాడే ఉత్తరాదివారు హిందీభాషేతరులైన దక్షిణాదివారిపై ఆధిపత్యం సంపాదిస్తారన్న భయం నిరాధారమైనదని ఆయన చెప్పారు. సాంకేతిక విజ్ఞానశాస్త్ర గ్రంథాలను తేలికభాషలోకి అనువదించాలని కూడా ఆయన సూచించారు.

'మలేషియాను ఇండొనేషియా గుర్తించదు'

విదేశాంగమంత్రి ప్రకటన

జకార్తా, సెప్టెంబరు 15: "మలేషియా ఏర్పాటు చట్టబద్ధమైనదిగా" ఇండొనేషియా పరిగణించజాలదని ఇండొనేషియా మంత్రివర్గం, సైన్యాధిపతులు నేడు సమావేశమై మంతనాలు జరిపిన అనంతరం విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో ప్రకటించారు.

ఈ సమావేశం రెండు గంటలపాటు వర్తులు జరిపినమీదట డా॥ సుబాండ్రియో ఈ ప్రకటన చేశారు. అన్ని పక్షాలవారితో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని ప్రయత్నిస్తున్నాం. ఆ తరువాత మా వైఖరి మార్చుకోవచ్చు" అని ఆయన విమర్శించారు.

సారవాక్, ఉత్తర బోర్నియోల బహిరంగ అభిప్రాయాన్ని సమితి బృందం పరిశీలించగా వచ్చిన తరువాత లోపాలున్నవే ఇండొనేషియా ఈ వైఖరి అవలంబించిందని, విదేశాంగమంత్రి పరిశీలించారు.

మలేషియా సమాఖ్య ఏర్పాటుకు వ్యతిరేకంగా నేడు పట్టణంలో ప్రారంభమైన ప్రదర్శనల సందర్భంలో కొందరు యువకులు మూడు బస్సులలో బయలుదేరి బ్రిటిష్ రాయబారి భవనం వద్దకు వచ్చారు.

సాయుధ రక్షకులు భవనంవద్ద నిలిచి ఉండగా రాయబారి శ్రీ ఆండ్రూగిల్‌క్రిస్ట్ బయటకు వచ్చి ఏమి ఏమిటనగా అన్ని విద్యార్థులు ప్రతిజ్ఞ చదివారు. ఆ ప్రతిజ్ఞ చదవడానికి తరువాత రెండు బస్సులు ఎక్కి వెళ్ళిపోయారు.

ఢిల్లీ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీ

భారత సాంకేతికసంస్థగా పేరు మార్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: ఢిల్లీ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీ పేరు భారతీయ సాంకేతిక (బి.టి.) సంస్థగా మార్పుచేశారు. ఈ సంస్థకు జాతీయ ప్రాముఖ్యతను కల్పించి దీక్షాదక్షతలు ఇచ్చే పార్లమెంటు ఎమోదించిన బిల్లుకు రాష్ట్రపతి ఎమోదముద్ర వేశారు. అందుకు సంబంధించిన చట్టం పేరు మార్చారు.

సాంకేతిక సంస్థల సంఘం నేడిటి సమావేశపు నోటీసులు, కాయిదా ఖరీదూర్ పత్రాలను, ఫిల్లీలోని అయిదు సంస్థలకు పంపించింది. విద్యార్థుల ప్రవేశం, పరీక్షలు, సిద్ధాంతి పేరుస్కోర్లు ముగ్గురు సభ్యులను గురించి పరిశీలించింది. శాస్త్రపరిశోధన సంస్థల వ్యవహారాలమంత్రి ప్రొ. హుమాయున్ కబీర్ అధ్యక్షత వహించారు.

ఢిల్లీనుండి బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్యతో సహకారం చేయటానికి ప్రతిపాదించారు. వారి సహాయంతో సంస్థకు త్వరలో రాబోయే పరికరాలను సమకూర్చటం జరుగుతుందని శ్రీ కబీర్ తెల్పారు. కొలంబో పథకంలోని 5 ఏళ్ళపథకంలో పనిచేయటానికి 10 మంది బ్రిటిష్ అధ్యక్షులు, 4 గురు సూపర్వైజరీ టెక్నీషియన్లు ప్రతిపాదన చేశారు.

ఈ సంస్థను లండన్‌లోని ఇంజినీయర్ సైన్సు, టెక్నాలజీ కళాశాల సమానాలో రూపొందిస్తారు. లండన్ కళాశాల సంస్థకు నిపుణులను పంపుతుంది. తదితర సహాయాన్ని కూడా అందిస్తుంది.

ఈ సంస్థల్లో చేర్చుకోవటానికి జరిపే పంట్రెన్స్ పరీక్షలన్నింటిలో సంఘం ఈ నిర్ణయం తీసుకున్నది. అభ్యర్థికి పరీక్షకు కూర్చునే నిడాది అక్టోబరు 1 వ తేదీనాటికి 19 ఏళ్ళకు తక్కువగా ఉండాలి. పరీక్షకు హాజరుకావటానికి 16 ఏళ్ళు పూర్తి కావాలి.

ప్రొ. కబీర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలవారికి ఈ సంస్థల్లో ఉచిత విద్యాభ్యాసం లభించాలని కోరారు. వచ్చే 10, 12 ఏళ్ళల్లో (ప్రతిరాష్ట్రంలో కనీసం ఒక సాంకేతిక సంస్థ ఉంటుందని వారన్నారు.

సంఘం పరీక్షా సమయాన్ని పెంచటానికి, సిద్ధాంత వేదనాస్కోర్ల సమస్యను పరిశీలించటానికి రెండు కమిటీలను నియమించింది.

భద్రావతిలో రెండ దుక్క ఇనుముఫ్యాక్టరీ

కేంద్రప్రభుత్వ మంజూరు

బెంగుళూరు, సెప్టెంబర్ 11: రు 2 కోట్ల ఖర్చుతో భద్రావతిలో రెండవ ఎలెక్ట్రోస్టీల్ దుక్క ఇనుము కర్మాగార స్థాపనను కేంద్రప్రభుత్వము మంజూరు చేసినదని మైసూరు పరిశ్రమల మంత్రి శ్రీ కె. మల్లప్ప నిన్న శాసనసభలో ప్రకటించారు.

భద్రావతిలో ఇనుము, ఉక్కు వుత్పత్తిని పెంచేందుకుగాను కేంద్రప్రభుత్వము రు 20 కోట్ల రూపాయలు మంజూరు చేసినదని, అందులోనుంచే ఈ రెండవదుక్క ఇనుము కర్మాగార స్థాపనకు రు 2 కోట్లు ఖర్చు చేయడమవుతుందని శ్రీ మల్లప్ప చెప్పారు.

ఈ రెండవ దుక్క ఇనుము కర్మాగారం ఒక సంవత్సరంలోగా నిర్మింపబడుతుంది. ప్రతిరోజు 400 టన్నుల దుక్క ఇనుము ఉత్పత్తి చేయగలుగుతుంది. మైసూరు రాష్ట్రము సాలీనా 5 వేల టన్నుల ప్రత్యేక ఉక్కును తయారు చేస్తున్నది. (స్వ వి)

ఏథెన్స్‌నగరంలో జరిగిన రాయన్నా పిల్లార్మనిక్ పోటీలలో బ్రిటిష్‌రాజవంశీయులు లార్డ్ స్నోడన్ (మధ్యన కూర్చున్నవారు) తన సోదరి రాకుమారి మార్గరెట్‌తోను, సోఫియా రాకుమారితోను కలసి పోజరైనారు. —యు. పి. ఐ.

భారత్ విదేశవిధానంపై ఆరోపణల తుడిచివేత

పార్లమెంటరీ మహాసభ నివేదిక స్వరూపం

జెర్సీ సిటీ, సెప్టెంబర్ 14: అంతర్జాతీయ పార్లమెంటరీ సంఘం ప్రధాన కార్యదర్శి వార్షిక నివేదికలో భారత్‌కు వ్యతిరేకంగా వున్న కొన్ని భాగాలు తొలగించ బడుతున్నట్లు తెలుస్తున్నది.

చైనా దురాక్రమణలో శాంతియుత సహజీవనం ఎల్లప్పుడూ భంగపడేదే గ్రహించు భారత్‌కు వచ్చిందని, గత అక్టోబర్ యుద్ధంలో చైనాపై మొదట భారతదేశమే దురుసుగా వెళ్లిందని ప్రధాన కార్యదర్శి నివేదికలో మొదటవుంది. ఇటువంటి అసందర్భ అక్రమ ఆరోపణలు తొలగించ బడుతవని విశ్వాసనీయంగా తెలియ వచ్చింది.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆండ్రి డిబ్లాజే భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ పి. గోవిందమీనన్‌తో పై విషయంపై చర్చించారు. భారత్‌కు అభ్యంతరకరమైన భాగాలు గురించి అందకుమందు సర్వప్రతినిధి సభలో శ్రీ గోవిందమీనన్ ప్రసంగించారు.

ప్రధాన కార్యదర్శి తన నివేదికను ముందుగా ప్రతినిధులకు అందజేశారు.

"భారత్‌కు దాడి ప్రమాదం" అన్నశీర్షిక క్రింద చైనా దురాక్రమణగురించి ఆయన ప్రస్తావించారు. అందులో యిలావుంది.

"ఈ సంవత్సర రారంభమునుంచి విదేశీ వ్యవహారాలలో చైనా ప్రముఖపాత్ర వహిస్తూ వుంటే భారత్ తటస్థేదు అనుభవంనుంచి బహుపాఠం నేర్చుకొన్నది. శాంతియుత సహజీవనం ఎల్లప్పుడూ ఫలించదని తెలుసుకొన్నది. అంతేగాక అంతర్జాతీయ వ్యవహారాలలో కొత్త పంథాను, సాంప్రదాయమైన పంథాను రూపొందించేందుకు న్యూఢిల్లీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ మధ్యనే భారతప్రధాని శ్రీ నెహ్రూ చైనాదురాక్రమణలో భారత వైదేశిక నీరవుపాడులే కదిరిపోయినవని. అంటే ప్రత్యామ్నాయమార్గం తప్పి వున్నదని చెప్పారు.

"గత అక్టోబర్ 12 వ తేదీన శ్రీ నెహ్రూ ఒకప్రకటన చేస్తూ మహామహిమ్ శ్రేణికి దక్షిణంగాకల భారత ప్రాంతంనుంచి చైనీయులను తొలగించవలసిందని భారత సైన్యానికి ఉత్తరువులు వెళ్ళినవన్నారు. ఒకవిధమైన దెబ్బగొట్టే కార్యక్రమాన్ని భారత్ యత్నించిన ఛాయలాకూడా కొంచ కనిపించింది. కాని ఎనిమిదిరోజుల అనంతరం చైనీయుల మూక ఉమ్మడిదాడి, రేచ ప్రతిదాడి జరిగింది. భూటాన్, భారత్, టిబెట్‌లు కలిసే ప్రాంతం వద్దకల ముఖ్యప్రదేశం టావాంగ్ చైనీయుల వశమైంది."

ఐక్యరాజ్యసమితి సంస్థలు అందజేసిన నివేదికలు ఆధారంగా లాని నివేదిక రయారుచేశానని, అపార్థాలు కలిగినందుకు విచారిస్తున్నానని శ్రీ ఆండ్రీ డిబ్లోజే శ్రీ మీనన్‌కు స్వయంగా వివరించారు. రికార్డులుగా వుండగల తుది నివేదికలో పై భాగాలు ఎత్తివేస్తానని కూడా ఆయన అన్నారు.

నిన్న శ్రీ మీనన్ తీవ్రమైన సన్నివేశంలో ప్రసంగం కొనసాగించేటప్పుడు ప్రధానకార్యదర్శి వెనుకటి చలామంది ప్రతినిధులు సంభ్రమాశ్చర్యాలు ప్రకటించారు.

భారత్‌కు అంతరిక్ష శాస్త్రజ్ఞుల బృందం

సమితి ఆమోదం

సమితి కార్యాలయం, న్యూయార్క్, సెప్టెంబరు 14: భారత అభ్యర్థనపై కేరళలోని తుంబాలో ప్రయోగస్థలం తుమ్‌కు ఈనెలాది నవంబరు లేక డిశంబరులో 5 గురు అంతరిక్ష శాస్త్రజ్ఞుల బృందాన్ని పంపటానికి నేడు సమితి అంతరిక్ష వ్యవహారాల సంఘం ఆమోదం తెల్పింది.

ఈ శాస్త్రజ్ఞులను సంఘం సభ్యత్వ రాజ్యాలకు చెందినవారు. అంతరిక్ష పరిశోధన వ్యవహారాల శాస్త్ర, సాంకేతిక ఉపసంఘం సభ్యులతో సంప్రతింపులు జరిపిన తర్వాత ఈ శాస్త్రజ్ఞులను నేర్పు ప్రవేశపెట్టామని సంఘాధ్యక్షుడు శ్రీ ఫ్రాంజ్ జాన్ స్టాల్ (ఆస్ట్రియా) నేడు న్యూఢిల్లీలో చేశారు. సంఘం ప్రస్తుత సమావేశం నేటితో వాయిదాపడింది.

ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్య పోరాటాలకు సహాయం

నైరోబీ సమావేశంలో కార్యక్రమం ఖరారు

నైరోబీ సమావేశం నిర్ణయం:

నైరోబీ, సెప్టెంబర్ 14: ఆఫ్రికా దేశాలలో కొనసాగుతున్న స్వాతంత్ర్య పోరాటాలకు సహాయం చేయటానికి చర్యలు తీసుకోవాలని ఆఫ్రికా, ఆసియా సమైక్య తాత్కాలిక మహాసభ నిర్ణయించింది. నాలుగురోజులనాడు ప్రారంభమైన ఈ సమావేశం నిన్న ఆఖరైంది.

కెన్యా స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో ఈ మహాసభ శాశ్వత కార్యదర్శి మండలి, సమైక్యతాన్వేషి సంఘము నైరోబీలో సమావేశమైనప్పుడు ఆసియా సహాయాన్ని గురించిన కార్యక్రమ వివరాలు రూపొందించబడతాయని ఈ మహాసభ తన తుదిసమావేశానంతరం ఒక ప్రకటన చేసింది.

బిసూతాలాండ్, బెచువానాలాండ్, స్వాజీలాండ్‌లకు తక్షణం నిర్బంధరహితంగా స్వాతంత్ర్యం యివ్వాలని ఈ సమావేశం బ్రిటన్‌ను కోరింది.

దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌ల బహిష్కారం: బాన్ చర్య

పోర్ట్‌లూయీ, సెప్టెంబరు 14: దక్షిణాఫ్రికా పోర్చుగల్‌తో వైమానికయానాన్ని పూర్తిగా బహిష్కరిస్తూ బాన్ నేడొక శాసనాన్ని జారీ చేసింది.

బాన్ బహిష్కారంగా విమానయానాన్ని నిషేధించటం ప్రభుత్వం జారీచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నది. దక్షిణాఫ్రికా పోర్చుగీస్ విమానాలు ఈ దేశాలమధ్య ప్రయాణీకులను, సామానును రవాణాచేసే విదేశీ విమానాలు బాన్ విమానాశ్రయాలలో దిగరాదనికూడా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

కాంగ్రెస్ సేవాదళ్ అఖండ జ్యోతి

వివిధ రాష్ట్రాలగుండా తీసుకువెళ్లే వివరాలు

ఇండోర్, సెప్టెంబరు 14: అఖిల భారతీయ కాంగ్రెస్ సేవాదళ 40 వ వార్షిక సమావేశం జరగనున్న సందర్భంలో సేవాదళ్ వివిధ రాష్ట్రాలగుండా టార్చిలైటు (అఖండజ్యోతి)ను తీసుకుని వెళ్ళనున్నది. నేటి ఉదయం వారు ఇండోర్‌నుండి బయల్దేరి గుజరాత్ రాష్ట్రానికి ప్రయాణమయ్యారు. కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్ల బృందం సైకిళ్ళపై టార్చిని తీసుకుని వెళ్తున్నారు. వారిలో ఒక్కొక్కరు ఒక్కొక్క రాష్ట్రానికి చెందినవారు.

ఇంతవరకు ఈ అఖండజ్యోతి 1700 మైళ్ళకు పైగా ప్రయాణం చేసింది. రత్నపూర్ గ్రామంనుండి సెప్టెంబరు 19 వ తేదీన గుజరాత్ రాష్ట్రంలో ప్రవేశిస్తారు. సెప్టెంబరు 24వ తేదీన అహ్మదాబాదు చేరుకుంటారు. అఖండజ్యోతికి స్వాగతమిచ్చేదానికి ఏర్పాటులో మాజీ కేంద్రమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్‌కూడా ఉంటారు.

నేటి ఏడాది జనవరిలో దీనిని బరిస్సా చేస్తారు. చివరికి కటక్‌లో ఉంచుతారు. సేవాదళ 40వ వార్షిక సమావేశం, భారతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశం ఒకరోజున జరుగుతాయి.

కాంగ్రెసు అవినీతి నిరోధక ఉపసంఘం

ఒరిస్సా ముఖ్యమంత్రి సాక్ష్యం సేకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: ముగ్గురు సభ్యులతో ఏర్పాటైన కాంగ్రెసు అవినీతి నిరోధక ఉపసంఘం నేటి ఉదయం ఇక్కడ సమావేశమైంది.

ఈ ఉపసంఘం అధ్యక్షుడు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బి. సత్పాయక్ నేటి సమావేశానికి హాజరై, ఒరిస్సా ఉపముఖ్యమంత్రి శ్రీ నిరంజన్ మిశ్రాకు సంబంధించిన కేసులో సాక్ష్యం ఇచ్చారని తెలిసింది. సమావేశం కొనసాగిన గంటన్నరపు, ఉపసంఘం ఈనెలాఖరు నివేదిస్తుంది.

సంఘం తన నివేదికతో పాటు ఈ సమావేశపు నివేదికను కూడా పంపుతుంది. ఈ సమావేశం రేపు కూడా జరుగుతుంది.

బహీరాబాద్‌లో యువతి మరణం

అనుమానంపై పోలీసు అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబరు 15: బహీరాబాద్‌లో ఒక యువతి మరణము సందర్భమున పోలీసు కానిస్టేబుల్ అహమ్మద్ అబ్దుల్ రహమాన్ ఖాన్‌ను అరెస్టు చేశారు. ఆమె శవం గతవారం బయట ఇంట్లోనే దొరికింది.

మల్కాపురం గ్రామానికి చెందిన ఒక ముసలమ్మను వెంటబెట్టుకొని వైద్యచికిత్స నిమిత్తము బహీరాబాద్ వచ్చినట్లు, రాత్రి పడిసందున ఆ ఇద్దరు స్త్రీలు రాజ్యపేట ప్రాంతములో ఒక దేవాలయంలో మకాం చేసినట్లు తెలుస్తోంది. అకస్మాత్తుగా యువతి పరిస్థితి క్షమించినందున వెంటవున్న స్త్రీ ఆమెను డాక్టరు వద్దకు తీసుకొని వెళ్ళేందుకు రిక్షా తీసుకొని వస్తోంది: బాగా త్రాగివున్న కానిస్టేబుల్ రిక్షాను అనుసరించి దానిని తన ఇంటికి పట్టించి ప్రయివరనుముసలమ్మను తరిమివేసి యువతిని బలవంతముగా ఇంట్లోకి తీసుకొని వెళ్లినట్లు ముసలమ్మకే కలుపని కొంతమంది వచ్చి చూడగా యువతి చనిపోయినట్లు తెలిస్తోంది.

ముసలమ్మ ఆతనిని ఎదుర్కొనబోతే వేసుకొని గ్రామానికి తీసుకొని వెళ్లింది. శవ ఖననం జరిగింది. అయితే ఆమె బంధువులు, గ్రామపెద్దలకు, పోలీసులకు ఈ విషయాన్ని తెలియచేసి బహిరంగ వివరణ జరపవలసి అవసరమని విన్నవించారు. సెప్టెంబరు 12 న ఆయువతి శవాన్ని బయటకుతీసి పరీక్ష జరిపారు.

పోలీసు సూపరింటెండెంటు అహమాయిషీ క్రింద సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు సుహమ్మద్ మహమూద్ పరిశీలన దర్యాప్తు ప్రారంభించారు.

గాంధీ వైద్యకళాశాల విద్యార్థి సంఘం

హైదరాబాదు, సెప్టెంబరు 13: ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రము గాంధీ వైద్యకళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ కళాశాలకు సంబంధించిన వసతి సౌకర్యాలకెమైన కోర్కెలను సానుభూతితో పరిశీలించగలమని హామీఇచ్చారు.

దేవాదాయ శాఖామంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి సభకు అధ్యక్షత వహించారు.

ఆరోగ్యమంత్రి శ్రీ శివరామ కృష్ణప్రసాద్ సమావేశానికి హాజరైన పెద్దలలో వున్నారు.

విద్యార్థిసంఘ అధ్యక్షులు జె. వేణుగోపాలరావు మంత్రులకు అతిథులకు స్వాగతమిచ్చారు.

కళాశాల ప్రధాన అధ్యక్షులు డా. బి. ఎస్. మూర్తి కళాశాలలో విద్యార్థులసంఖ్య పెరిగినందువల్ల వసతి సౌకర్యాల లోపము వివరీముగా వున్నదనీ లేడీ హైదర్ క్లబ్బు, హౌస్‌సర్జన్‌బోర్డు కార్యాలయాలు ప్రత్యేకమైన ఏర్పాట్లుచేసి, మకు ఆ భవనాలు ఇవ్వకవలసికోరారు.

వివిధ విభాగప్రదర్శనంలో పాల్గొని ప్రశంసార్హముగా నిర్వహించిన వారికి అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు.

విద్యార్థిసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నగేశ్‌చంద్ర అభివందనములు తెల్పారు.

రాజధాని వార్తలు

రాజధానిలో కృష్ణజయంతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13: ఆంధ్రప్రదేశ్ యాదవసంఘము ఆధ్వర్యాన ప్రతాపగిరి కోటలో నేడజరిగిన శ్రీ కృష్ణజయంతి ఉత్సవము జరుపబడినది.

శ్రీ పోలం వీరయ్య అధ్యక్షత వహించారు. ఉట్లుపు గోపూజ జరుపబడినది. సాయంత్రము సభకు హైదరాబాదు మేయరు శ్రీ బదాల్‌లాల్‌గుప్తా అధ్యక్షత వహించారు. పశుసంవర్ధకాభివృద్ధిశాఖ డైరెక్టరు శ్రీ పి. ఎం. ఎస్. నాయుడు ఉత్సవములో పాల్గొన్నారు.

పశుప్రదర్శనములో ఉత్తమ పశువులకు బహుమతులు ఇచ్చారు.

సాయంత్రం హరికథ మొదలైనవి జరిగినవి.

శ్రీయుతులు లక్ష్మీనారాయణశర్మ దివాకర్ల వెంకటాపధాని ప్రభృతులు కృష్ణజయంతి ప్రాశస్త్యాన్ని గురించి ఉపన్యసించారు.

ఉపాధ్యక్షులు శ్రీ బాబుదేవ కృష్ణజాదాయక్ బహుమతులు పంచిపెట్టారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, సెప్టెంబరు 13: విద్యాశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు సెప్టెంబరు 16 వ తేదీ ఉదయం ముద్రాసుకు బయలుదేరి వెళ్తారు, స్వామి వివేకానందపై ప్రసంగాలను ప్రారంభించడానికిగాను అక్కడనుండి వెల్లూరు వెళ్తారు. తిరిగి వారు సెప్టెంబరు 18 వ తేదీ రాత్రి 7-25 గంటలకు హైదరాబాదు చేరుకుంటారు.

కార్మిక, రవాణాశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సెప్టెంబరు 20 వ తేదీన ఉదయం నాగార్జునసాగర్‌కు బయలుదేరి వెళ్తారు, మర్నాడు కందుకూరువెళ్లి శారదా గ్రంథాలయం దశవార్షికోత్సవ ఉత్సవాలను ప్రారంభిస్తారు. సెప్టెంబరు 22 వ తేదీన వెల్లూరులో కార్మికుల విద్యకు సంబంధించిన ప్రాంతీయ ఉపకేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. గూడూరు, తిరుపతి, ఒంగోలు దర్శించి తిరిగి సెప్టెంబరు 26 వ తేదీ మధ్యాహ్నం హైదరాబాదు చేరుకుంటారు.

ఎక్సయిజు, మద్యనిషేధ, సాంఘికసంక్షేమ శాఖామంత్రి శ్రీ ఎస్. ఎల్. అప్పారావు సెప్టెంబరు 14 వ తేదీ సాయంకాలం నిడదవోలు వెళ్తారు. అక్కడ వారు ఆ మర్నాడు జరిగే పశ్చిమగోదావరిజిల్లా తాటి బెల్లం ఉత్పత్తిదారుల సమావేశంలో పాల్గొంటారు. ఆ తర్వాత వారు పోలవరం, కొవ్వూరు తాలూకాలను సందర్శించి 17 వ తేదీన రాకట్టుదాన్: ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకై చింతలపూడికి వెళ్తారు, తిరిగి వారు 18 వ తేదీ ఉదయం హైదరాబాదు చేరుకుంటారు.

భారీ గ్రామపరిశ్రమల మండలి పునర్నిర్మాణం

హైదరాబాద్, సెప్టెంబరు 13: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సెప్టెంబరు 5 వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ ఖద్దరు, గ్రామపరిశ్రమలమండలిని పునర్నిర్మించింది.

దీనిలో (1) ఆంధ్రప్రదేశ్ ఖాదీగ్రామ పరిశ్రమలబోర్డు అధ్యక్షులు, సభ్యులు, (2) జిల్లాపరిషత్‌ల అధ్యక్షులు (3) ప్రభుత్వము నియమించిన ఈ క్రిందివారు సభ్యులుగా వుంటారు.

వారు: శ్రీయుతులు సి, జగన్నాథరావు, యస్: అనంతరెడ్డి, ఎ. బెంజిమన్, వై, నరసింహారావు, రంగాబాబు, కె. సుదర్శనరావు, రఘురెడ్డి, హీరాలాల్ మోరియా, జి. నారాయణరెడ్డి, డి. రామప్రభుమాండల్. నారాయణ, అన్నం విశ్వనాథరావు, జె. మధుసూదనరావు, నందా నారాయణప్ప, యం. కిషన్‌రావు, పొజ్జం నరసింలు.

ప్రభుత్వము నియమించినవారి సభ్యత్వము మూడుసంవత్సరాలు వుంటుంది.

క్షయ నిరోధకపు బిళ్లల అమ్మకం ఉద్యమం

హైదరాబాదు, సెప్టెంబరు 13: 14 వ క్షయ నిరోధకపు బిళ్లల అమ్మకం ఉద్యమానికి అక్టోబరు 5 వ తేదీన సాయంకాలం 4 గంటలకు హైదరాబాదు సుల్తానుబజారులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆంధ్రప్రదేశ్ గవర్నరు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆరోగ్యశాఖామంత్రి ఆ సభకు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ క్షయ నిరోధక సంఘం నిర్వహించే 14 వ క్షయ నిరోధక బిళ్లల అమ్మకం ఉద్యమాన్ని పురస్కరించుకొని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్ అక్టోబరు 1 వ తేదీన రాత్రి 7-15 గంటలకు హైదరాబాదు ఆకాశవాణిలో ప్రసంగిస్తారు.

జాయింటు సెలెక్టుకమిటి సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 13: ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టంపై తరువాత సమావేశం సెప్టెంబరు 23 వ తేదీ సాయంకాలం 8 గంటలకు హైదరాబాదు విధాన సభాభవనాలలోగల కమిటీ హాల్లో జరుగుతుంది.

ఆర్. వి. ముఖర్జీ మృతికి సంతాపం

ఒంగోలు, సెప్టెంబర్ 14: స్థానిక న్యాయవాదుల సంఘంవారు శ్రీ భవాని శంకరరావు అధ్యక్షతన సమావేశమై, ప్రొ ఫెసర్ రాధాబాయి ముఖర్జీ మృతికి సానుభూతిని ప్రకటిస్తూ తీర్మానించారు. (స్వ వి.)

పార్లేవారి
పిప్పరమెంట్స్

లాక్టా బాన్ బాన్

ఫిగ్ బాన్ బాన్

డిన్నర్ మింట్

మిల్కు టాఫీ

ఆర్చార్డ్ ఫ్రూట్

మిక్సెడ్ కాండీస్

లక్స్ టాఫీ

పిక్-ఎన్-ప్యాక్
ఇతర మిఠాయిలు:
కాఫీ బాన్ బాన్, పన్నీ
ఫ్రూట్, మిక్చర్ ఏంగర్స్
ఇతర టాఫీలు:
డైరీ మిల్కు, మేపేర్
ఉత్తమ పిప్పరమెంట్స్
కొనండి పార్లేవారి వి
కొనండి
పార్లే ప్రోడక్ట్స్ మేన్యుఫేక్చరింగ్ కం., ప్రైవేట్ లిమిటెడ్.,
బొంబాయి-57
PP. 913 TEL. EVEREST

ఫ్రాన్స్-భారతదేశాలమధ్య ఇతోధిక సంబంధాలు

వర్గప్రకటనలు

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక 3-10-63 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరంతో) తీసికుంటే ఉబ్బసం, రొమ్ము నడిశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైన నవనివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager. Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot. U.P.

శవి సమ్రాట్ తైల పోటీ! కావ్యం ఏను హైస్కూల్కాలేజ్లో వందలేండ్లు నిల్చే కవుల్నిచూడుఫిల్మ్లీయిరిస్తై (వంగనామముల రామచంద్రరావు, బాపట్ల 1/15 గుంటూరు)

టెండరు నోటీసు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు
No. AA1/7610/60/6-9-63
"ఫిజికల్ డైరెక్టరు యొక్క నివాస భవనము నిర్మాణమునకై" సీలువేసిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారికి 30-9-63 తేది సా॥ 4 గంటల వరకు అందుకొనబడును. ఇందుకు సంబంధించిన షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లకై వాటి ఖరీదు (వెల రు. 4/- చెల్లించి దస్తావేజు తీసి రిజిస్ట్రారువారినుండి పొందవచ్చును.
(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంట్ రిజిస్ట్రారు (అకౌంట్స్), యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ, ఎగువసీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము
టెండరు నోటీసు
పని పేరు: చింతపల్లి గూడెం రోడ్డు వందు మైలు 39/6 వద్ద వెదురుపల్లి గడ్డ మీద వంతెన కట్టుట.
పై సదుపారింపబడిన పనికిగాను టెండర్లు తీసుకొనుటకు నిర్ణయింపబడిన 18-9-63 తేదీనుండి 22-10-63 తేదీవరకు పాడిగిం పబడ్డాయి. టెండరు సెట్లు 1-10-63 తేదీనుండి పొందవచ్చును. మిగతా వివరము లన్నియు యిదివరకు ప్రకటింపబడినట్లుగానే యుండును. (సం) జె. ఎ. మ రె,
సూపరింటెండింగు ఇంజనీరు, ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము.
గమ్యములు:
"SEELENGER" Chintapalli.
"SEELENGER" Visakhapatnam.

త్రివర్ణతరంగం

ఎం. ఇ. జి. జట్టుపై కోచ్ ఫ్యాక్టరీ గెలుపు

ఎం. యు. సి. ఫుట్‌బాల్ ఫైనల్ తొలివరుస పోటీ

మదరాస్, సెప్టెంబర్ 16: నిన్న సాయంత్రం ఇక్కడి ఎం. యు. సి. గ్రౌండ్స్‌వద్ద జరిగిన మదరాస్ యునైటెడ్ క్లబ్ సిల్వర్ జూబిలీ టూర్నమెంట్ ఫైనల్ మొదటివరుస పోటీలో ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీజట్టు 2-1 గోలులతో మదరాస్ ఇంజనీరింగ్ గ్రూప్ (బెంగుళూరు)ను ఓడించింది.

ఈ రెండు జట్లుమధ్య రేపిగి మంగళవారంనాడు పోటీ జరుగుతుంది.

గుక్క తిప్పుకోకుండా యీ రెండు జట్లు హోరా హోరీగా సాగించిన ఉదాత్త 'పోటాన్ని' 12 వేల జనం రెప్పలార్చకుండా చూశారు. గ్రౌండు నలుదిశల వున్న గ్యాలరీలు నిండు లేకుండా నిండిపోయాయి. రష్యాలోని యీ ఒకేఒక ఫుట్‌బాల్ ట్రాఫీని గెలుచుకోవాలనే పట్టుదలతో కోచ్ ఫ్యాక్టరీ జట్టు ఆమేరుమైన ఉత్సాహంతో దాడి చేసింది. ఇంతచక్కని ఆటను వారు యిదివరలో ఎన్నడూ ప్రదర్శించినట్లు లేదు. కోచ్‌ఫ్యాక్టరీ ఆటగాళ్లు అందరూ సమానవజ్రంతో ఆడినప్పటికీ ముఖ్యంగా ఎడుటిపట్టుమీద దాడి సాగించటంలో థామస్, ఎదిరిని నిలువరించటంలో కుప్పస్వామి గొప్పగా ఆడారు. మరో ఆయిదు నిమిషాల్లో మ్యాచి ముగుస్తుందనగా థామస్ గెలుపుగోలు కొట్టారు.

ఎం. ఇ. జి. జట్టులో గోలకీపర్ సంపత్ గొప్ప మెలకువ ప్రదర్శించారు.

కేరళపై ఢిల్లీ గెలుపు

జూనియర్ ఫుట్‌బాల్ పోటీలు

అలహాబాద్, సెప్టెంబరు 15: రుపాయం త్రం యిక్కడ జరిగిన జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఢిల్లీ, 5-0 గోలులతో కేరళను ఓడించి సెమీ ఫైనల్‌లో ప్రవేశించింది.

ఇంకోమ్యాచిలో అస్సాం, రాజస్థాన్‌ను 3-0 గోలులతో ఓడించటంద్వారా క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నది.

మండల ఫైనల్లో అమెరికా

వెనిజులాపై 3-0 మ్యాచీలు ఆధిక్యం

డెన్వర్ (కొలరెడో), సెప్టెంబర్ 15: అమెరికా నిన్న యిక్కడ వెనిజులాపై 3-0 మ్యాచీల ఆధిక్యం సాధించిన ఫలితంగా డేవిస్ కప్ అంతర మండల ఫైనల్లో బ్రిటన్‌తో పోటీ చేయటానికి అర్హత సంపాదించింది.

అమెరికా డబుల్స్‌జంట యం. రీసెన్, రాల్‌స్టన్‌లు, వెనిజూలా జంటను-పిమెన్ టెల్, బ్రాకమాంటీ-7-5, 8-6, 6-3 గేములలో ఓడించారు. ప్రారంభంలో జరిగిన రెండు సింగిల్స్‌పోటీలను అమెరికన్లే గెలుచుకున్నారు.

భారత, కెన్యాల నాల్గవ హాకీ టెస్టు డ్రా

నైరోబీ, సెప్టెంబర్ 15: భారత, కెన్యాల మధ్య నేడిక్కడ జరిగిన నాల్గవ హాకీ టెస్టు డ్రా అయింది. ఎవ్వరూ గోలు చేయలేదు. భారతజట్టును వరుసగా మూడుపర్యాయాలు గోలు లేకుండా 'డ్రా' చేయటంలో కెన్యా ప్రతిష్ఠ హెచ్చింది. మొదటి గేమును కెన్యాయే గెల్చుకొనిఉంది. అటో యిటో తేల్చివేస్తే అయిదవ టెస్టు గురువారంనాడు జరుగుతుంది.

భారత మహిళా హాకీ పోటీల్లో హైదరాబాద్ జట్టు

తిరువేంద్రం, సెప్టెంబరు 15: సెప్టెంబర్ 20 న కేరళ గవర్నర్ యిక్కడి కేంద్ర స్టేడియంవద్ద ప్రారంభోత్సవం జరుపనున్న అఖిలభారత మహిళా హాకీ ఇన్విటేషన్ టూర్నమెంటులో మొత్తం తొమ్మిది జట్లు పాల్గొంటున్నాయి.

వీటిలో నిజాం కాలేజి (హైదరాబాద్) జట్టుగూడా ఉంది.

వెస్టిండీస్ టెస్ట్ బ్యాట్స్‌మన్ రోహన్ కన్‌హై, 25 ఏళ్ల వయస్సున్న ఫిలిప్‌హేగ్ అనే బ్రిటిష్‌యువతిని వివాహమాడినట్లు తెలియవచ్చింది.

మగువ దుర్మరణం

ఆగ్రా, సెప్టెంబరు 12: నిన్న ఆగ్రా విమానప్రమాదంలో మరణించిన విమానసేవికల మిస్. పవీస్కాట్ అనబడు విమానంలో వెళ్లవలసినది కాదు. ఆఖరు నిముషంలో సుస్థిగా ఉన్నట్లు తెలిసిన తన మిత్రురాలికోసం స్థానే విమానసేవికగా వెళ్లటానికి ఐచ్ఛికంగా ముందుకు వచ్చింది.

ఉత్తర రైల్వేలో పనిచేస్తున్న మిస్. పవీరంద్రి శ్రీ స్కాట్, ఆగ్రాలో ఒకగదిలో ఉండబడిన యీ సుందరుల లాలాకు అవయవాలనుంచి తన కుమార్తె శవాన్ని గుర్తించగలిగారు. పొటనప్రేలి గోళ్లకు ఉన్న రంగును బట్టి ఆయన తన కుమార్తె శవాన్ని పోల్చారు. ఆ విమానంలో ప్రయాణంచేసిన స్త్రీ ఆమె ఒక్కటే.

ఆ విమానంలో తనకుమార్తె వెళ్లవలసినది కాదనీ, అది యింకో యువతి వంతులనీ, అయితే ఆమెను సుస్థి చేయటవల్ల తన కుమార్తె ఆమెస్థానే పనిలోకి వెళ్లటానికి ఐచ్ఛికంగా ఇష్టపడ్డదనీ ఆయన చెప్పారు.

చైనీయుల ప్రవర్తన

సకోసియా సభలో రష్యా నిరసన

మాస్కో, సెప్టెంబరు 15: స్వైప్రస్‌లో జరుగుతున్న ఆఫ్రికా-ఆసియారాజ్యాల సమైక్యతా మహాసభలో సోవియట్ యూనియన్ చైనా ప్రతినిధివర్గం చేసిన దాడికి సోవియట్ ప్రతినిధి తీవ్రనిరసన తెల్పారని టాస్ వార్తాసంస్థ నేడు ఇక్కడ ప్రకటించింది.

"ఈ మహాసభ కార్యకలాపాలను గమనిస్తున్న వారందరికీ. ఆఫ్రికా - ఆసియా రాజ్యాల సూత్రాలను, సంక్షేమాన్ని కాపాడేందుకు మేము సర్వదా కృషిచేస్తున్నట్లు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న జాతీయ విమోచనోద్యమాలను నిరంతరం బలపరుస్తున్నట్లు విదితంకాగలదు" అని సోవియట్ ప్రతినిధి శ్రీ మిర్జ్యూటూర్‌సోన్ జడే తమ ప్రసంగంలో వివరించారని ఈ వార్తాసంస్థ ఉటంకించింది.

శ్రీ జడే ఆఫ్రికా ఆసియారాజ్యాల సమైక్యతా మహాసభలో సోవియట్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. మహాసభలో చైనీయులు వ్యక్తపరచిన అభిప్రాయాలు "ఈనాటి భావాలకు ఏమాత్రం అనుగుణంగాలేవ"ని ఆయన మహాసభ ప్రతినిధులకు విశదంజేశారు.

మహాసభకు ముందుగా చైనీయులు ప్రచురించిన ఒకప్రకటన "సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మనం చేస్తున్నకృషిని సమన్వయపరచ దానికిబదులు, నిఖిల్నా ఖ్రుశ్చేవ్ యాలకు ప్రాధాన్యం ఇచ్చింది" ని శ్రీ జడే పేర్కొన్నారు.

దీనిమూలంగా మహాసభ కార్యకలాపాలకు చిక్కులు కలిగాయనికూడా ఆయన చెప్పారు.

చైనీయులు మరొక ప్రకటనకూడా చేశారనీ, దానిద్వారా వారు "సమావేశం కార్యక్రమాలను తారుమారుచేసి, సోవియట్ యూనియన్‌పై తీవ్రత్తగ ద్వేషపూరితప్రచారం కొనసాగించారనీ" ఆయన లరోపించారు.

"చైనీయుల కట్టుకథలకు ఈ మహాసభలో కాని, తదుపరికాని మేము సమాధానాలు చెప్పదలచుకోలేదు" అని జడే తెలియజేశారు.

వాదోపవాదాలు

నికోసియా, సెప్టెంబర్ 14: ఆసియా ఆఫ్రికా సమైక్య వృద్ధిసాధన మహాసభలో సోవియట్ అభిమానులు, చైనా అభిమానులు తీవ్ర వాదోపవాదాలకు దిగినందున తూర్పు ఆసియా ప్రతినిధులకు, ఇతరులకుమధ్య ఏకీభావం దాదాపు లేదనేభావం కలిగింది.

అణ్వస్త్ర పరీక్షానిషేధ పరిమిత ఒప్పందం సాధించబడినందుకు హర్షిస్తూ ప్రతిపాదించబడిన తీర్మానంపై వోటింగ్‌లో చైనా, ఇండోనీషియా, శ్రీలంక, జపాన్, ఉత్తర వియత్‌నామ్‌లు పాల్గొనలేదు.

రష్యా విమర్శ

నికోసియా మహాసభలో సోవియట్ యూనియన్‌ను దూషించినారని మహాసభాప్రతినిధులు "సోవియట్ స్కాయా రూసియా" అనే పత్రికలో ఒకరు ఒక వ్యాసంలో పేర్కొన్నట్లు "టాస్" ప్రకటించింది.

రష్యాపై చైనా మరొకరకమైన 'దాడి'కి కూడా ఉపక్రమించింది. 1956 లో హంగరీలో జరిగిన విప్లవాన్ని రష్యా అణచివేయడం ఖండిస్తూ "పీపుల్స్ డెయిలీ", "రెడ్‌ఫ్లాగ్" రచనలు సాగించినవి. రష్యా విరాతకత్వాన్ని ఖండించినవి.

దక్షిణాఫ్రికా విషయంలోకూడా చైనా ధోరణి హేయనాయమైనదనీ ఆఫ్రికా జాతీయవాదులను బలిమిచ్చి దక్షిణాఫ్రికాపై వాణిజ్యపు ఆంక్షలు విధించడంపోయి ఈసంవత్సరం మొదటిమూడువెంట్లో 18,50,000 పౌనుల సరుకులను దక్షిణాఫ్రికానుంచి దిగుమతి చేసుకొన్నది. 1962 మొదటి మూడు వెంట్లో దిగుమతికంటె ఇది 370 రెట్లు ఎక్కువ.

బుఖారెస్ట్ సమావేశంలో

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 15: బుఖారెస్ట్‌లో జరుగుతున్న అంతర్జాతీయ రేడియో, టెలివిజన్ సంస్థ సమావేశంలో చైనా ప్రతినిధి సోవియట్ యూనియన్‌ను విమర్శిస్తూ ప్రసంగించిన మీదట ఉత్తర కొరియున్లు మినహా మిగతాదేశాల ప్రతినిధులందరూ నిష్క్రమించారని టాస్‌జగ్ వార్తాసంస్థ నేడు తెల్పింది.

అయితే గత సంవత్సరం హవానాలో జరిగిన శాంతి కాంగ్రెసువల్లు ఈ సంస్థ వైఖరిని అమోదిస్తూ ప్రతిపాదించబడిన ఒక తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేసినప్పుడు చైనీయులకు మద్దతుగా తోడులేరు. ఉత్తర కొరియున్లుకూడా ఇతరదేశాల ప్రతినిధులలో కలిసి, తీర్మానానికి అనుకులంగా ఓటుచేశారు.

సోవియట్‌యూనియన్ చైనీయుల ప్రసారాలను అడ్డగిస్తోందనీ, కొన్ని ప్రతినిధివర్గాల నాయకులను దూషిస్తోందనీ చైనాప్రతినిధి ఆరోపించినట్లు టాస్‌జగ్ వివరించింది.

సభాధ్యక్షుడు శ్రీ ఆయోన్‌పాస్ చైనీయుల గోలను నిలువరించేందుకు ప్రయత్నించి విఫలురయ్యారు. ఆపరువాత సమావేశాన్ని వాయిదా వేశారు.

సమావేశం తిరిగి ప్రారంభమయ్యాక శ్రీ పాస్ మాట్లాడుతూ, రుమేనియా అతిథ్యాన్ని చైనీయులు దుర్వినియోగం చేసుకుంటున్నారనీ, ఏవిధమైన రాగ్వివాదానికి దిగమని సమావేశ ప్రారంభంలో వారు తమకువాగ్దానం చేశారనీ తెల్పారు.

గుంతకల్లు డివిజన్ సూపరింటెండెంటు వివరణ

మద్రాస్, సెప్టెంబరు 12: పాకాల స్టేషన్ తూర్పు కొసన సొరంగ మార్గము ప్రవేశించడానికు తుదిరూపము ఇవ్వబడుతున్నట్లు దక్షిణరైల్వే గుంతకల్లు డివిజన్ సూపరింటెండెంటు 8 వ తేదీన కడపలో జరిగిన రైల్వే వాడకము దార్ల సలహా సంఘ సమావేశములో తెలియజేశారు.

ఏ త్తూరు-వు త్తూరు రోడ్డులో ఏత్తూరుస్టేషన్ దగ్గర ఓవరు బ్రిడ్జి నిర్మాణము 1965-66 కార్యక్రమంలో చేపట్టేటట్లు కూడా తెలియజేశారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 16: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్ ఫైన్

1. సున్నబియ్యం	64/76
2. దొడ్డుబియ్యం	52/54
3. అక్కుళ్ళబియ్యం	56/60
4. సంబరు 19 బియ్యం	52/58
5. గొట్టిబియ్యం	48/49
6. నెం. 24 బియ్యం	
7. ఎ. కె. కే. బియ్యం	
8. కునుము బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
10. ఢిల్లీబోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	40/44
12. దాప్తి జొన్నలు	29/36
13. పచ్చ జొన్నలు	32/34
14. పసుపు	135/146
15. కందులు	68/75
16. ఎర్రకందులు	62/[illegible]
17. సెనలు	[illegible]/44
18. మినుములు	60/66
20. శనగలు	50/51.50
21. ఉలవులు	28/29
22. బెల్లము	112/120
23. మిర్చి	175/255
24. చింతపండు	35/73
25. ఉల్లిగడ్డ	26/28.50
26. గోధుమలు	60/65
27. కుక్క గోధుమలు	53/54
28. కుక్క గోధుమలు	48/50
29. కునుములు	75/100
30. నువ్వులు	80/90
31. ఇలాతి పలుకు చిన్నవి	112/116
32. ఇలాతి పప్పు పెద్దది	59/61
33. ఆముదాలు	35/36
34. పత్తి గింజలు	20/20.25
35. నూనె	95/97
36. పెద్ద కందిపప్పు	88/90
37. చిన్న కందిపప్పు	85/88
38. పెసరపప్పు	58/60
39. శనగ పప్పు	55/61
40. సీన శనగ పప్పు	73/74
41. మినపప్పు	52/52.50
42. లంక పప్పు	55/65
43. ధనియాలు	60/62
44.	

వెండిమార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 16: సముద్రాల రాఘులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు 4890.

1. వెండి 1 కిలోగ్రాము రు. 234-00
2. వెండి 10 గ్రాములు రు. 2-37

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 16:
వెండి కిలోగ్రాం రు. 240.00
వెండి (చిల్లరధర) (10 గ్రామ్‌లు) రు. 2.45

వేరుశెనగ నూనె
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు 191.00

వేరుశెనగ పిండి
72 కిలోగ్రాముల బస్తా) రు. 30.75

ఆముదం
(100 కిలో గ్రాం)
తిరువత్తూరు రు. 143

వేరుశనగ కాయలు
(మేలురకం వంట 80 కిలోగ్రాం)
బోల్డు 82-00
సుపీరియర్ 84-00
శీతకాలపు వంట 81-00

కొబ్బరినూనె
(16.5 కిలోగ్రాం)
క్విలన్ యం. యస్. రు. 52-50
ఆలెప్ రు. 51.25
రాజా రు. [illegible]25

రాజధాని హైస్కూళ్లకు ఛాయాచిత్రాల పోటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 16: హైదరాబాదు, సికింద్రాబాదులోని ఉన్నత పాఠశాలల బాలబాలికలకు ఛాయాచిత్రాల పోటీని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఛాయాచిత్ర సంఘం హైదరాబాదు ప్రకటించింది.

న్యాయమూర్తుల సంఘం అత్యుత్తమమైనవిగా ఎన్నికచేసిన మొదటి 5 ఛాయాచిత్రాలకు బహుమతులు యిస్తారు. వాటిని హైదరాబాదులో జరగనున్న అఖిల భారత ఛాయాచిత్ర ప్రదర్శనంలో ప్రదర్శిస్తారు.

ఛాయా చిత్రాలు కనీసం "6 × 4" సైజులో ఉండాలని ఛాయాచిత్ర సంఘంవారు ప్రకటిస్తున్నారు. వాటినిఆయా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులద్వారా నవంబరు, 30, 1963లోగాకానిరేపటిలోపల సంఘం కార్యదర్శికి అందేటట్లు పంపాలి.

* * *

గాంధీజయంతితోపాటుకలిసివస్తున్నజాతీయ క్రీడావారోత్సవాల సందర్భంలో హైదరాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్, ఉత్తమ శరీరసౌష్ఠవాల్లాంటి పోటీలను ఏర్పాటుచేసినది.

జాతీయ బిల్డ్మాన్ స్టిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు డిశంబర్‌లో ఢిల్లీలో ఏర్పాటైనాయి.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, సెప్టెంబర్ 18

హైదరాబాద్-ఎ
(405.4 మీటర్లు)
ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని పురందరదాసు కీర్తనలు 6-55 సూక్తి ముక్తావళి 7-15 వోరి శ్రీనివాసశర్మ: వయొలిన్ 7-45 జి. వి. శ్రీరాములు: సితార్ 8-15 దేశభక్తి పాటలు 8-30 పేలం డి. చెల్లం అయ్యంగార్ 9-00 ప్రసారసమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం, స్త్రీల కార్యక్రమము 1-30 జి.వి. శ్రీరాములు: సితార్ 1-40 హిం. వా 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసారసమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 పింతీయ వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 కన్నడ శ్రోతలకు 7-15 ఆదాన్ ప్రదాన్: తెలుగూ సాహిత్యమే వీర్రవ్య ఉదాహరణాత్మక ప్రసంగం, హిందీ 7-30 బి వలె 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 జిమ్మో వాట్ ఫిజ్‌హీజ్‌కి, హిందీ నాటిక 10-15 జి. వి. శ్రీరాములు: సితార్ 10-35 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)
కడప
(252.1 మీ.)
(89. 42 మీ.)
ఉ. 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.
(49.02 మీ.)
8-00 ఎ వలె 9-00 ప్రసారసమాప్తి.
(42.02 మీ)
మ. 12-30 ఎ వలె 2-0 వాతావరణ సూచన వోరి శ్రీనివాసశర్మ: వయొలిన్ 2-30 ప్రసారసమాప్తి.
(60.12 మీ.)
సా. 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వీణాయుగం: నిలయ విద్వాంసులు 8-00 ఎ వలె 8-55 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-25 నిరామసంగీతం 9-30 ఎవలె 10-30 ఎ ఎవలె 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)
ఉ. 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం, కదంబ కార్యక్రమము 7-30 ఆర్. కృష్ణమూర్తి: వీణ ఆర్. రామనాథన్ వయొలిన్ 8-15 హైదరాబాద్ వలె 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.
మ. 12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 పహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం 7-15 మరాటీ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 రేడియో వార్తా సమీక్ష (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశం 9-15 భారతదేశం-చైనాభూతం 9-25 నిరామ సంగీతం 9-30 ఎ వలె 10-05 వాతావరణ సమాప్తి, జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)
ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: దీక్షితుడాస్ కీర్తనలు 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం కదంబ కార్యక్రమం 7-30 కె. రంగస్వామి 8-15 దేశభక్తి గేయాలు 8-30 సుందరమ్మ సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 9-00 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 సుందరమ్మ సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 12-30 ఎ వలె 1-00 కదంబం 1-40 గానమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వలె 2-40 ప్రసార సమాప్తి.
(211.3, 60.98 మీ.)
సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన వాద్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 రాజేశ్వరి మాదిరం నాటిక (తమిళం) 6-50 కదంబం 7-15 బృందగానం 7-30 చిదంబర 7-45 జాతీయ జాగ్రత్తలకి వేరుచుక్కలు: పసంగం 8-00 ఉస్మానియాయిందా గోదావరి నాటిక (విజయవాడనుండి రిలే) 8-35 ఎ. నారాయణ అయ్యర్ గోటువాద్య 9-05 నేటి విశేషాలు 9-15 భారతదేశం చైనా సూరం 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

* * *

గురువారం, సెప్టెంబరు 19

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటరు)
ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 రుమానవుపాట 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 లలిత సంగీతం 7-45 రాధ, జయలక్ష్మి 8-15 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 సినోక వాద్య చిత్రం, నిలయవిద్వాంసులు 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 పహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం 7-15 మరాటీ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 రేడియో వార్తా సమీక్ష (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశం 9-15 భారతదేశం-చైనాభూతం 9-25 నిరామ సంగీతం 9-30 ఎ వలె 10-05 'పండిట్ భట్ ఖండే జీ కీ పుణ్య స్మృతిమేం' ప్రత్యేక కార్యక్రమము హిందీ 11-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)
కడప
(252.1 మీటర్లు)
(69.42 మీటర్లు)
ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.
(49.02 మీటర్లు)
8-00 ఎ వలె 9-00 ప్రసారసమాప్తి.
(42.02 మీటర్లు)
మ॥ 12-30 ఎ వలె 1-00 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు: 1-30 ఎ వలె 2-00 వాతావరణసూచన: ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు: 2-30 ప్రసార సమాప్తి.
(60.12 మీటర్లు)
సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రాజకీయ పరిభాష-కొన్ని పదాలు ప్రసంగం 7-45 ఎ వలె 8-45 లలిత సంగీతం 8-55 ఎ వలె 9-15 భారతదేశం చైనా భూతం 9-25 నిరామ సంగీతం 9-30 ఎ వలె 11-05 వాతావరణ సమాప్తి, జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)
ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: దీక్షితుడాస్ కీర్తనలు 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం కదంబ కార్యక్రమం 7-30 కె. రంగస్వామి 8-15 దేశభక్తి గేయాలు 8-30 సుందరమ్మ సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 9-00 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 సుందరమ్మ సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 తా. వా. 2-10 ఉన్నత పాఠశాలకు 2-40 ప్రసార సమాప్తి.
సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన, 6-30 కార్యక్రమ వివరణ 6-35 ఊత్తుక్కాడు కె కల్యాణసుందరం: వయొలిన్ 7-15 వీణాయుగం 7-30 పిచ్చమ్మాల్ నిత్యనాథ్ 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే) 8-30 (శ్రోతలకోరికపాటలు 8-55 నేటి దినం 9-30 (ఢిల్లీనుండి రిలే) 10-00 ఎవలె 10-35 ప్రసారసమాప్తి. జనగణమన.

దొంగమందుల ఉత్పత్తి నిరోధం

లోక్‌సభలో కొన్ని సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: దొంగ మందులను ఉత్పత్తిచేయటానికి యావజ్జీవ కారాగారము, జరిమానాగా కొరడాదెబ్బలు-మొదలైన శిక్షను విధించాలని లోక్‌సభలో పీస మలు-అంగ రాగాలు బిల్లుపై పరిశీలనసంఘం నియామకానికిగూర్చి ఆరోగ్యమంత్రి డా. సుబ్బారాయుడు (కరీంనగర్) ప్రతిపాదించిన తీర్మానం పోలీ జర్లలో కొందరు సభ్యులు మాట్లాడారు.

దొంగమందులు తయారుచేసే మందుల ఉత్పత్తిదార్లు లైసెన్సులుపొందడం రద్దు చేయాలని శ్రీ ఇక్బాల్ కోరారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డా. సుబ్బారాయుడు "మందులు శాస్త్రయుక్తంగా ఉత్పత్తి కావలసినవి. ఇలా ఈ నివారణ బిల్లును తెచ్చాము. కల్తీమందుల ఉత్పత్తిని నిరోధించడానికాను ఈ బిల్లుమందుల ఉత్పత్తిదార్లకు విధించవలసిన శిక్షలు కఠినం చేయబడుతున్నాయి. ఈ బిల్లుప్రకారం కల్తీ మందుల ఉత్పత్తిదార్లకు గరిష్ఠం 10 సంవత్సరాలు కారాగారం శిక్షవిధిస్తే నీలువుంది. అంతేగాక ఈబిల్లుప్రకారం సాంకేతికుల మందులు ఒకటి ఏర్పడుతుంది."

కర్నూలు సెప్టెంబరు 16: పైసంఘ సర్వసభ్య సమావేశము ఇటీవల శ్రీ చైతన్య అధ్యక్షతన జరిగినది. నూతన కార్యవర్గానికి క్రిందివారిని ఎన్నుకోవడమైనది: శ్రీయుతులు బి. జి. ఎల్లయ